
epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
యాదాద్రి
భువనగిరి
20
మంగళవారం ● 22 ఆగస్టు 2017





ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ఆశీస్సులు అందజేస్తున్న యాదాద్రి అర్చకులు

ఉప రాష్ట్రపతికి యాదాద్రి అర్చకుల
ఆశీర్వచనం

ఉప రాష్ట్రపతి హోదాలో తొలి సారి రాష్ట్రానికి విచ్చేసిన వెంకయ్య నాయుడికి మంగళవారం యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరపున జరిగిన పౌర సన్మానంలో స్వామి ఆశీస్సులు అందజేశారు.

● యాదాద్రి, ఆంధ్రజ్యోతి

పిలాయిపల్లి కాల్వ విస్తరణకు
కసరత్తు

- ముమ్మరంగా భూసేకరణ
- పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట మండలాల్లో 414 ఎకరాల సర్వే
- రెండు నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికలు
- భూసేకరణ పూర్తయిన వెంటనే కాల్వ విస్తరణ

2



అసంపూర్తిగా ఉన్న పిలాయిపల్లి కాల్వ



చౌటుప్పల్ మండలంలో ప్రవహిస్తున్న పిలాయిపల్లి కాల్వ (ఫైల్)

జిల్లాలో సాగు నీటి సమస్యతో అల్లాడిపోతున్న చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి రామన్నపేట, మండలాల రైతులకు ఆశాజ్యోతిగా మారిన పిలాయిపల్లి కాల్వ విస్తరణకు భూసేకరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. భూసేకరణలో చౌటుప్పల్ ఆర్డీవో సూరజ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని కాల్వ ప్రాముఖ్యం, ప్రయోజనాలను వివరిస్తూ రైతులను ఒప్పిస్తున్నారు. ఆయా మండలాల్లో కాల్వ విస్తరణకు అవసరమైన 414 ఎకరాల కోసం రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. మరో రెండు నెలల్లో భూసేకరణ పూర్తి చేసి వెంటనే కాల్వ విస్తరణ పనులు చేపడతామని అధికారులు వివరిస్తున్నారు.

(చౌటుప్పల్ టౌన్)



జిల్లాలో జోరుగా
దొంగ నోట్ల దందా

పెట్రోల్ బంక్‌లు.. మద్యం దుకాణాలే టార్గెట్..
మోసపోతున్న వీధి వ్యాపారులు.. సామాన్యులు

8

గ్రామంలో ఒకే
గణేష్ విగ్రహం

ఆదర్శంగా నిలిచిన మునిపంపుల

6

నేడు కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణంపై
ప్రజాభిప్రాయ సేకరణ మాత్రమే

● కలెక్టర్ అనితా రామచంద్రన్

20



- ఎయిర్‌బస్ ప్రయాణం ఆరడుగులు వెనక్కే
- ఇంకా కలల్లోనే విహరిస్తున్న డీసీసీబీ డైరెక్టర్లు
- కో-ఆపరేటివ్ వ్యవస్థలేని చోటికి వెళ్లడంపై విమర్శలు

విమానం ఎక్కాలన్న డీసీసీబీ డైరెక్టర ఆశలకు అధికారులు, సిబ్బంది మోకాలడ్డు తున్నట్లు సమాచారం. తమ బోనస్ వ్యవహారం తేలనిదే మీ విదేశీ పర్యటన వాయిదా పడాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే డైరెక్టర్లలో కొంతమంది పాస్‌పోర్టులు తీసుకోవడంతో పాటు పర్యటనకు తగ్గ ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. ఏ దేశమైనా సరే.. ప్రయాణం కావాల్సిందే అన్నట్లుగా ఉన్నారు.

వివరాలు 7 లో...

మల్కాపురం టెక్స్‌టైల్ పార్కుకు
మహర్దశ

- టెక్స్‌టైల్ రంగానికి ప్రభుత్వం భారీగా రాయితీలు
- యూనిట్లు నెలకొల్పేందుకు సబ్సిడీలు
- పారిశ్రామికవేత్తల్లో చిగురిస్తున్న ఆశలు



దండు మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కు

8



కాలువ విస్తరణకు.. పనులు వేగవంతం

చౌటుప్పల్‌టౌన్: పిలాయిపల్లి కాలువ విస్తరణకు భూసేకరణ సర్వే వేగంగా సాగుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్, రామన్నపేట మండలాలలో కాలువ విస్తరణకు414 ఎకరాలను సేకరించడానికి రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. మరో రెండు మాసాల్లో భూసేకరణ సర్వే పూర్తి చేసేందుకు ఎక్కువ రిస్క్ తీసుకుంటున్నారు. భూసేకరణ చేసే సర్వే నెంబర్ల వివరాలను గ్రామపంచాయతీల్లోని నోటీస్‌బోర్డుల్లో డిస్‌ప్లే చేస్తున్నారు. కాలువ ప్రాముఖ్యాన్ని, ప్రయోజనాలను చౌటుప్పల్ ఆర్డీవో ఎస్.సూరజ్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకున రైతులను వివరిస్తూ ఒప్పిస్తున్నారు. .భూసేకరణ సర్వే పూర్తి కాగానే కాలువ విస్తరణ పనులను ప్రారంభించనున్నారు.

రైతుల ఎదురు చూపులు..

కాలువ విస్తరణ కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. సాగు నీటి సమస్యతో అల్లాడుతున్న చౌటుప్పల్, రామన్నపేట, చిట్యాల మండలాల రైతులకు పిలాయిపల్లి కాలువతోనే పరిష్కారం లభించనుంది. ఇప్పటికే ఉన్న కాలువతో ఈ మండలాల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండడం లేదు. ప్రస్తుత కాలువ సామర్థ్యం తక్కువగా ఉండడంతో మూసీ జలాలు కాలువ చివరి వరకు ప్రవహించలేక పోతున్నాయి. దీంతో ఈ మండలాల రైతులకు ఉపయోగం ఉండడం లేదు. కాలువ 66 కిలోమీటర్ల పొడవు ఉండగా 30 కిలోమీటర్ల వరకే మూసీ జలాలు పరిమితమవుతున్నాయి. ఈ మండలాల రైతులకు సాగునీటి సౌకర్యం క ల్పించాలన్న లక్ష్యంతో కాలువ విస్తరణకు ప్రభుత్వం 133.35 కోట్లను మంజూరు చేసింది ఇప్పటికే చిట్యాల మండలంలో కాలువ విస్తరణ పనులు చేపట్టారు. అదే తరహాలో చౌటుప్పల్, రామన్నపేట మండలాలలో విస్తరణ పనులు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి టి.హరీష్‌రావు శంకుస్థాపన చేసి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ విస్తరణ పనులు చేపట్టక పోవడంతో రైతుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.

సర్వే తీరు...

హైదర్‌పూర్, జిబ్లక్‌పల్లి, కనుముక్కుల, చౌటుప్పల్ , చిన్నకొండూర్, జైకేసారం, సిరిపురం, ఎల్లంకి రెవెన్యూ గ్రామాల పరిధిలో భూసేకరణ సర్వేను పూర్తి చేశారు. బీమనపల్లి, మేహర్‌నగర్, ఎస్.లింగోటం రెవెన్యూ గ్రామాల పరిధిలో సర్వే ఇంకా ప్రారంభించలేదు. పంతంగి, లింగోజీగూడెం రెవెన్యూ గ్రామాల్లో భూసేకరణ సర్వే కొనసాగుతోంది.

కాలువ విస్తరణకు రూ.133.35 కోట్లు..

యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాల పరిధిలో ఉన్న పిలాయిపల్లి కాలువ విస్తరణకు రూ.133.35 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో భూసేకరణకు 30 కోట్లు కేటాయించారు. కాలువ పనుల విస్తరణకు ఈ ఏడాది మే 16న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి టి.హరీష్ రావు శంకుస్థాపన చేశారు. 66 కిలోమీటర్ల పొడవున్న ఈ కాలువ పైభాగం ఐదు మీటర్ల వెడల్పు, క్రింది భాగం మూడు మీటర్ల వెడల్పు ఉంది.

ఈ కాలువను ప్రస్తుతం అదనంగా రెండు మీటర్ల వెడల్పు చేయనున్నారు కాలువ విస్తరణతో 22 వేల 500 ఎకరాలకు సాగునీరు అందుతుందని నీటి పారుదల శాఖ అధికారుల అంచనా. భూదాన్‌పోచంపల్లి మండలం పిలాయిపల్లి సమీపంలోని మూసీ నది నుంచి ప్రారంభమైన కాలువ చౌటుప్పల్ , రామన్నపేట మండలాల మీదుగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి చెరువు వరకు 66 కిలోమీటర్ల పొడవునా ఉంది. ఈ కాలువను మరో రెండు మీటర్లు వెడల్పు చేయడానికి చిట్యాల మండలం సుంకనపల్లి, వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామాల్లో భూసేకరణ చేస్తున్నారు.

చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలో సేకరించనున్న భూముల వివరాలు

మండలం పేరు	గ్రామం	విస్తీర్ణం(ఎకరాల్లో)
భూదాన్‌పోచంపల్లి:	హైదర్‌పూర్	14 ఎక 66 సెంట్లు
	బీమన్‌పల్లి	21(ఎక) 45సెంట్లు
	జిబ్లక్ పల్లి	6(ఎక) 80సెంట్లు
	కనుముక్కుల	46 ఎకరాలు
	మేహర్‌నగర్	55(ఎక)10సెంట్లు
చౌటుప్పల్ :	చౌటుప్పల్	9(ఎక) 14సెంట్లు
	చిన్నకొండూర్	128 ఎకరాలు
	జైకేసారం	7(ఎక) 21సెంట్లు
	లింగోజీగూడెం	13(ఎక)05సెంట్లు
	పంతంగి	11 ఎకరాలు
	ఎస్.లింగోటం	35(ఎక)20సెంట్లు
రామన్నపేట:	సిరిపురం	19(ఎక)14సెంట్లు
	ఎల్లంకి	54(ఎక)29సెంట్లు
మొత్తం విస్తీర్ణం		414(ఎక)20సెంట్లు

రైతులకు అన్యాయం జరిగితే సహించం...



నష్టపరిహారం చెల్లింపులో రైతులకు అన్యాయం జరిగితే సహించం. కాలువ విస్తరణలో భూములను కోల్పోతున్న రైతులకు ఎకరాకు రూ.6 లక్షల వంతున నష్టపరిహారం చెల్లిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇది న్యాయం కాదు. మార్కెట్‌లో ఎకరం ధర రూ.20 లక్షలు ఉంది. రూ.6 లక్షలు ఇస్తాననడం అన్యాయం. .కాలువ విస్తరణ కోసం భూములను త్యాగం చేస్తున్న రైతులకు మార్కెట్ ధర కంటే రెట్టింపు పరిహారం చెల్లించాలి. ఈ కాలువ మొదటి దశ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు నేటికీ నష్టపరిహారం చెల్లించలేదు. తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి.

- చెన్నగోని విజయలక్ష్మి, సర్పంచ్, ఎస్.లింగోటం, చౌటుప్పల్ మండలం

తుదిదశకు భూసేకరణ సర్వే..



చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో పిలాయిపల్లి కాలువ విస్తరణ కోసం భూసేకరణ సర్వే తుది దశకు చేరుకుంది. బీమనపల్లి, మేహర్ నగర్, ఎస్.లింగోటం, పంతంగి, లింగోజీగూడెం గ్రామాల పరిధిలో వేగంగా భూసర్వే చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. రెండు, మూడు నెలల్లో సర్వేను పూర్తి చేసి నీటి పారుదల శాఖకు సమగ్ర నివేదిక అందజేస్తాం.

- ఎస్.సూరజ్, ఆర్డీవో, చౌటుప్పల్

చిట్యాల మండలంలో పనులు...



చిట్యాల మండలం వెలిమినేడు-పెద్దకాపర్తి గ్రామాల మధ్య పిలాయిపల్లి కాలువ పనులు నెల రోజుల నుంచి జరుగుతున్నాయి. చివరి భాగంలోని చిట్యాల మండలంలోని కాలువలో మూసీ జలాల ప్రహహించనందున విస్తరణ పనులు చేపట్టాం. ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి చొరవతో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. రబీ సీజన్‌లో రైతులు వరి నాట్లు వేసినందున భూదాన్ పోచంపల్లి, చౌటుప్పల్ మండలాలలో కాలువ విస్తరణ పనులు చేపట్టలేదు. రైతుల కోరిక మేరకు క్రాప్ హాలిడే ఎత్తివేశారు రబీ సీజన్ ముగిసేసరికి భూసేకరణ పూర్తి చేస్తాం. వెంటనే కాలువ విస్తరణ పనులను ప్రారంభిస్తాం.

- శ్రీధర్‌రావు, నీటిపారుదల శాఖ డీఈఈ,మునుగోడు

రెడ్డి సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

●జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి

మోత్కూరు: రెడ్డి సామాజికవర్గంలో ఎన్నో పేద కుటుంబాలు ఉన్నాయని, వారి సంక్షేమం కోసం రెడ్డి సంక్షేమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.3 వేల కోట్ల నిధులు కేటాయించాలని రెడ్డి సంక్షేమ సంఘం యాదాద్రిభువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్ముల కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో రేపు రెడ్డి హాస్టల్ భవన నిర్మాణానికి ప్రభుత్వం శంకుస్థాపన చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ రెడ్డి సామాజికవర్గం సమస్యలు పరిష్కరించేందుకు ఆ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు సీఎం కేసీఆర్‌పై ఒత్తిడి తీసుకరావాలన్నారు. ఉద్యోగాలు రాని రెడ్డి నిరుద్యోగులకు వ్యాపారం చేసుకునేందుకు రూ.20 లక్షల రుణ సదుపాయం కల్పించాలని, వ్యవసాయ క్షేత్రాల్లో విద్యుత్ షాక్‌తోనో, విష పురుగుల కాటుతోనో, బావిలో పడిగాని, ట్రాక్టర్ లాంటి ప్రమాదాల్లో చనిపోయినప్పుడు ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రెడ్డి సంక్షేమ సంఘం మోత్కూరు మండల అధ్యక్షుడు లింగాల జయపాల్‌రెడ్డి, నాయకులు టి.నర్సిరెడ్డి, ముప్ప వెంకట్‌రెడ్డి ఆయన వెంట ఉన్నారు.

బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలి

మోత్కూరు: మోత్కూరు నుంచి ఆత్మకూరు(ఎం), గుండాల, అడ్డగూడూరు, శాలిగౌరారం, నార్కట్‌పల్లి రూట్లలో ప్రయాణించి విద్యనభ్యసించే విద్యార్థులకు బస్‌పాసులు ఇచ్చేందుకు మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం సాయిరాం డిగ్రీ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ తహసీల్దార్ కార్యాలయంకు చేరుకున్న అనంతరం కార్యాలయం ఎదుట సుమారు గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం నర్సింహ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమై రెండు మాసాలు గడిచిపోయినా మోత్కూరులో బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయకపోవడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యాదాద్రి ఆర్టీసీ డిపో మేనేజర్ వెంటనే స్పందించి మోత్కూరు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు డి.సోమలింగాచారి, జి.మోహన్‌బాబు, కె.మహేష్ పాల్గొన్నారు.

బావిలో పడి విద్యార్థి మృతి

వలిగొండ: ఈత సరదా ఓ డిగ్రీ విద్యార్థి నిండు ప్రాణాన్ని బలిగొంది. బంధువుల వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ మండలం జిల్లాలగూడెం ప్రాంతానికి చెందిన కారింగ్లు కృష్ణ కుమారుడు వెంకటేశం(21) హైదరాబాద్‌లో బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. చౌటుప్పల్ మండలం కుంట్లగూడెంలో తాత అమ్మమ్మలు జంగిలి నాగమ్మ ఎల్లయ్య నివాసం ఉంటున్నారు. ఆదివారం ఆ గ్రామంలో గ్రామదేవతల బోనాల పండుగ జరుగుతోంది. ఈ నేపథ్యంలో మనవడు వెంకటేశం అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. సోమవారం తన మేనమామ కుమారుడు నందు, మరికొంత మంది బంధువులతో తన వయస్సు వారితో కలిసి ఈతకు వెళ్లారు. మండలంలోని గోకారం గ్రామంలోని కుంట్ల బావిలోకి దిగాడు. అందరూ బావి వద్దకు చేరుకొని చూడగా అప్పటికే వెంకటేశం కనబడలేదు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. వెంకటేశం మునిగిన బావి సుమారు 40గజాల లోతు ఉన్నట్లు గ్రామస్థులు తెలిపారు. మొదటగా అంత లోతు బావిలోకి ఎవరు దిగడానికి సాహసించలేదు. చౌటుప్పల్ నుంచి ఫైరింజన్ చేరుకున్నా ప్రయోజనం లేకపోయింది. గ్రామస్థులు పొడవాటి తాళ్లను తెచ్చిచేపలవేటకు వెళ్లే తెప్ప సహాయంతో కొందరు ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో బావిలోకి దిగారు. బావి లోపల చుట్టూ కలియ తిరిగిన సాయంత్రం 5గంటల లోపల వరకు మృతదేహం ఆచూకి లభించలేదు. కాగా కృష్ణకు ముగ్గురు కుమారులు వారిలో రెండో కుమారుడు వెంకటేశం. కుటుంబ సభ్యులు, తల్లిదండ్రుల రోదనలతో పరిసర ప్రాంతంలో విషదచాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలాన్ని చౌటుప్పల్ ఆర్డీవో సూరజ్ కుమార్, తహసీల్దార్ భీంపాక యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ నిర్మల శ్రీరాములు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి తుర్కపల్లి సురేందర్‌లు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలను పరిశీలించారు.



వెంకటేశం మునిగిన బావి ఇదే..



విలపిస్తున్న బంధువులు, ఇన్‌సెట్లో వెంకటేశం(ఫైల్ ఫోటో)

రేపటి నుంచి విశ్వబ్రాహ్మణుల కుటుంబాల సర్వే

ఆత్మకూరు(ఎం): మండలంలోని విశ్వ బ్రాహ్మణ కుటుంబాల స్థితిగతులపై ఈనెల 23 నుంచి 30వరకు సర్వే నిర్వహించనున్నట్టు ఆ సంఘం మండల అధ్యక్షుడు చెంగోజు వీరాచారి తెలిపారు. సోమవారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈనెల 12న ఓ టీవీ చానల్‌లో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, ఆయన మనుమరాలు ఈశ్వరీమాత గురించి అనుచిత వ్యాఖ్యానాలు, తప్పుడు కథనాన్ని ప్రసారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసినందున ఈ టీవీ చానల్ యజమాని బేషరతుగా విశ్వ బ్రాహ్మణ కుటుంబాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్ల నిండిన విశ్వ బ్రాహ్మణులకు పింఛన్ సదుపాయం కల్పించాలని కోరారు. సమావేశంలో ప్రధానకార్యదర్శి నంగునూరి రమేష్, కోశాధికారి కొత్తోజు యశ్వంత్, సలహాదారులు ఎస్.వి జయకుమార్, ఎన్.సత్యనారాయణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఆత్మకూరు(ఎం): 2017-18 విద్యాసంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో చదవాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని కోఆర్డినేటర్ ఎస్.భాస్కర్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ దర్శనం వెంకన్న కోరారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు టీసీ, మెమో, బోనఫైడ్, ఆధార్‌కార్డు, మూడు పాస్‌పోటోలతో సెప్టెంబర్ 14లోగా ఆత్మకూరు ఉన్నత పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు ఇతర వివరాల కోసం 9912826684లో సంప్రదించాలని కోరారు.

రౌండ్‌టేబుల్ సమావేశం రేపు

మోత్కూరు: తెలంగాణ రాష్ట్రంలో 93శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీలు ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నందున వారి స్థితిగతులపై చర్చించేందుకు బుధవారం ఉదయం 11 గంటలకు మోత్కూరు చేనేత సహకార సంఘంలో సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గుండు వెంకటనర్సు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాటాడారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ (సికింద్రాబాద్)
5వ అంతస్తు, వెనుకబ్లాక్, HMWSSB కాంపౌండ్, D.No.6-2-915, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(1) క్రింద

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ, సికింద్రాబాద్ అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఋణగ్రహీత **M/s. విశ్వనాథ్ స్పిన్నర్స్ ఇండియా లిమిటెడ్ (M/s. VISWANATH SPINNERZ INDIA LTD),** ప్రాతినిధ్యం వహించుచున్న డైరెక్టర్ శ్రీ కె.శ్రీధర్ రెడ్డి, ఇం.నం.1-98/6/79, ప్లాట్ నం.5, జూబ్లీఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్-500081 ఫ్యాక్టరీ: పెద్దఊర గ్రామం, పెద్దఊర గ్రామ పంచాయతీ & మండలం, నల్గొండ జిల్లా మరియు హామీదారులు **1) శ్రీ కె. శ్రీధర్ రెడ్డి తండ్రి శ్రీ కె.రామ్‌రెడ్డి,** ఇం.నం.8-229/D/1/26, రోడ్ నం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 మరియు ఇం.నం.1-98/6/79, ప్లాట్ నం.5, జూబ్లీఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్-500081. **2) శ్రీమతి కె. నివేదిత భర్త శ్రీ కె.శ్రీధర్ రెడ్డి,** ఇం.నం.8-229-D/1/26, రోడ్ నం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 మరియు ఇం.నం.1-98/6/79, ప్లాట్ నం.5, జూబ్లీఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్-500081. **3) శ్రీమతి వై. నిర్మలాదేవి భర్త శ్రీ వైహింద్ రెడ్డి,** ఇం.నం.8-3-229/D/1/126, రోడ్ నం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033. **4) శ్రీ వై. జగల్ రెడ్డి తండ్రి శ్రీ వై. వై హింద్ రెడ్డి,** ఇం.నం.8-3-229/D/1/126, రోడ్ నం.10, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033 మరియు ఇం.నం.18-1-901, హనుమాన్‌పేట, అశోక్‌నగర్, భాగం, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా వారిని ఇందులో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని కోరుతూ క్రమ సంఖ్య 1 వద్ద పేరా 2లో తెలిపిన విధంగా డిమాండ్ నోటీసు జారీచేశారు.
దిగువ తెలిపిన విధంగా క్రమసంఖ్య 2 వద్ద తెలిపిన మొత్తాలను తిరిగి చెల్లించమని వారిని కోరుతూ సదరు వ్యక్తులను పైన చెప్పిన ప్రొవిజన్ల క్రింద అధీకృత అధికారి, ఓవర్సీస్ శాఖ, పూర్వంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్,** సోమాజిగూడ, హైదరాబాద్. ప్రస్తుతం **SBI** కూడా **25.10.2016** తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసింది.

క్ర. సం.	బ్యాంక్ పేరు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం (రూ)	గడువు తేదీ నుండి భవిష్యత్ వడ్డీ రేటు
1	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	23.01.2017	20.01.2017 నాటికి 57,80,89,989/-	21.01.2017 నుండి కాంట్రాక్చువల్ రేటు వంతున+వ్యయాలు & ఖర్చులు
2	పూర్వంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్	25.10.2016	25.10.2016 నాటికి 32,90,76,074/-	26.10.2016 నుండి కాంట్రాక్చువల్ రేటు వంతున+వ్యయాలు & ఖర్చులు

దామాషా ప్రాతిపదికపై ఉమ్మడిగా సెక్యూరిటీలు మరియు సమ్మిళంగా రెండు బ్యాంకులతో కన్సార్షియం ఏర్పాటు క్రింద పై ఋణగ్రహీతలకు ఋణ సదుపాయాలు మంజూరు చేయబడినవి. పూర్వపు SBH యొక్క వ్యాపారం, ఆస్తులు, బకాయిలు SBIచే 01.04.2017 నుండి స్వాధీనం చేసుకోబడినవి మరియు పర్యవసానంగా సదరు స్వాధీనానికి ఋణగ్రహీత ఫైల్స్, ఖాతాలు మరియు కేంద్రీకరణకు **ఖైరతాబాద్ వద్ద SAMB, సికింద్రాబాద్‌కు** బదిలీ చేయబడినదని గమనించగలరు. రెండు నోటీసులకు సంబంధించి వర్తి చేపట్టులకు క్రింది సంతకందారుచే ఈ ప్రకటన జారీచేయబడింది.
పై నోటీసులో తెలిపిన మొత్తాలు తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత/హామీదారులు విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూలు 8(1)తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ ఇందులో వివరించిన స్థిరాస్తులను దిగువ సంతకందారు **18 ఆగస్టు 2017న** స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడినది.
సదరు ఆస్తులతో ఎట్టిలావాదేవీలు జరుపరాదని ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకం హెచ్చరించబడుచున్నారు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏవ్యవహారాలైనా పైన ఇందులో తెలిపిన మొత్తాలు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM శాఖ, సికింద్రాబాద్** చార్జికి లోబడి ఉంటాయి.
బహిరంగంగా లేదా ప్రైవేట్ ట్రీటీ నుండి కొటేషన్ల, టెండర్ల కోరడం ద్వారా బహిరంగ వేలంలో సెక్యూర్డ్ ఆస్తి(ల) విక్రయానికి నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే బ్యాంకుచే భరించిన ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలన్నింటితోపాటు పూర్తిగా బకాయి మొత్తాలు మీరు చెల్లించవలెనని SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ప్రొవిజన్లను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులను కోరడమైనది. ప్రైవేట్ ట్రీటీ ద్వారా లేదా ప్రజల నుండి కొటేషన్ల, టెండరు కోరడం ద్వారా బహిరంగ వేలంలో సెక్యూర్డ్ ఆస్తుల విక్రయానికి ప్రకటన ప్రచురణ తేదీకి ముందు బ్యాంక్‌చే భరించిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతోపాటు పూర్తి బకాయి మొత్తాలు మీరు చెల్లించనిచో, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మీరు హక్కును కలిగి ఉండరు.

తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ

1) నమోదిత విక్రయ డీడ్ నం.1443/2010 తేది: 22.06.2010 ప్రకారం **M/s విశ్వనాథ్ స్పిన్నర్జ్ ప్రైవేట్ లిమిటెడ్** పేరున గల SRO నిడమనూరు, నల్గొండ జిల్లా, పెద్ద ఊర గ్రామం, GP & మండలం వద్ద గల ప్లాంట్ మరియు మెషినరీతోపాటు సర్వే నం.లు 601/4, 601/5, 601/6లో ఒక్కొక్కటి ఎ.2-39 సెంట్లు మరియు సర్వే నం.614/1లో ఎ.0-03 సెంట్లు మొత్తం ఎ.9-00 సెంట్ల విస్తీర్ణ భూమిపై నిర్మించబడిన భవనాలు మరియు భూమి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** నడ్డి మల్లయ్య & కర్నాటి పద్మారెడ్డి భూమి, **దక్షిణం:** కాటేపల్లి లక్ష్మి & ఇతరుల భూమి, **తూర్పు:** నడ్డి మల్లయ్య భూమి, **పడమర:** మిట్టపల్లి జానయ్య భూమి. **స్వాధీనతా తేది: 18.08.2017.**
2) **శ్రీమతి కె.నివేదిత భర్త శ్రీ కె.శ్రీధర్ రెడ్డి** పేరున గల నమోదిత విక్రయ డీడ్ నం.1444/2010 & 1442/2010 తేది: 22.06.2010 ప్రకారం నల్గొండ జిల్లా, పెద్ద ఊర గ్రామం & మండలంలో గల భూమి బిట్లు అన్ని (a) సర్వే నం.614/1లో ఎ.1-39 గుంటలు, సర్వే నం.614/2లో ఎ.2-02 గుంటలు, సర్వే నం.614/3లో ఎ.2-01 గుంటలు మొత్తం ఎ.6-02 గుంటలు (b) సర్వే నం.591లో 0-19 గుంటలు, సర్వే నం.592/1లో 1-25½ గుంటలు మొత్తంలో ఎ.1-06½ గుంటలు మొత్తం విస్తీర్ణం ఎ.7-27½ గుంటలు. **ఆస్తి సరిహద్దులు (a): ఉత్తరం:** నడ్డి మల్లయ్య & కర్నాటి పద్మారెడ్డి భూమి, **దక్షిణం:** కాటేపల్లి లక్ష్మి & ఇతరుల భూమి, **తూర్పు:** నడ్డి మల్లయ్య భూమి, **పడమర:** మిట్టపల్లి జానయ్య భూమి. **ఆస్తి సరిహద్దులు (b): ఉత్తరం:** నడ్డి చిన్న ఐద్దులు భూమి, **దక్షిణం:** కాలువ, **తూర్పు:** కాటేపల్లి కొండమ్మ భూమి, **పడమర:** నడ్డి ఐద్దమ్మ భూమి (ఈ ఆస్తి M/s విశ్వనాథ్ స్పిన్నర్జ్ ఇండియా లిమిటెడ్‌కు లీజుకు ఇవ్వబడింది మరియు ఈ భూమిపై ఫ్యాక్టరీ నిర్మించబడింది మరియు కంపెనీ స్వంత భూమి ఎ.9-00 గుంటలు. **ఆస్తి స్వాధీనతా తేది: 18.08.2017.**
3) నమోదిత గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నం.9856/2015 తేది: 30.11.2015 **శ్రీమతి కె.నివేదిత భర్త శ్రీ కె.శ్రీధర్ రెడ్డి** పేరున గల నల్గొండ జిల్లా, పెద్ద ఊర మండలం, పులిచర్ల గ్రామంలో గల (a) సర్వే నం.26/E, 38, 5/E/1 మరియు 39/AA విస్తీర్ణం ఎ.21-02 గుంటలు (b) సర్వే నం.580 విస్తీర్ణం ఎ.0-04 గుంటలు (c) సర్వే నం.26/AA విస్తీర్ణం ఎ.8-02 గుంటలు (మొత్తం విస్తీర్ణం ఎ.29-08 గుంటలు), (ఎ.29.08. గుంటలను) ఈ భూమి వ్యవసాయేతర ఉపయోగానికి మార్చబడింది. **ఆస్తి సరిహద్దులు (a): (ఎ.21-02 గుంటలు): ఉత్తరం:** కృష్ణయ్య భూమి, **దక్షిణం:** డొంక, **తూర్పు:** శ్రీ కె.భాస్కర్‌రెడ్డి భూమి మరియు డొంక, **పడమర:** కాంతయ్య & కె.చిన్న వెంకట రెడ్డి భూమి. **ఆస్తి సరిహద్దులు (b): (ఎ.0-04 గుంటలు: ఉత్తరం:** కృష్ణయ్య భూమి, **దక్షిణం:** దాసుగోపాల భూమి, **తూర్పు:** కె.భాస్కర్‌రెడ్డి భూమి, **పడమర:** కాంతయ్య భూమి. **ఆస్తి సరిహద్దులు: (c) (ఎ.8-02 గుంటలు): ఉత్తరం:** శ్రీ కె.విక్రంరెడ్డి & అంజిరెడ్డి భూమి, దక్షిణం: కె.విక్రంరెడ్డి భూమి, తూర్పు: శ్రీ కె.భాస్కర్‌రెడ్డి భూమి & డొంక, పడమర: SLBC కెనాల్ **ఆస్తి స్వాధీనతా తేది: 18.08.2017.**

తేది: 18.08.2017
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM శాఖ, సికింద్రాబాద్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, హైదరాబాద్

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ టి. అజయ్ కుమార్
ఇ-మెయిల్ ID : ajay.t.kumar.@sbi.co.in
మొబైల్ నం.: 9701368904, ల్యాండ్ లైన్ నం. (ఆఫీస్): 040-23147107
చిరునామా: ఇ.నం. 3-4-1013/ఏ, 1వ అంతస్తు, కమ్యూనిటీ అమెనిటీ సెంటర్, TSRTC బస్ స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్-500027,
E-mail ID: sbi.18359@sbi.co.in

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు చార్జ్ చేసిన స్థిర & చరాస్తుల అమ్మకం. SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ ఆస్తులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "ఏది ఉంటే అది ప్రాతిపదిక"పై బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ కేసులలోని చార్జ్ చేయబడిన ఆస్తి ఇ-వేలం(SARFAESI చట్టం, 2002 క్రింద) నిర్వహించబడునని యావన్మందికీ తెలియజేయడమైనది.

ఋణగ్రహీత (ల) పేరు: **M/s. శ్రీ వెంకటేశ్వర గ్రానైట్స్ & ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ (గతంలో M/s. ధాత్రి (Dathrie) గ్రానైట్స్ లిమిటెడ్),** ఇ.నం. 3-18/211/ఏ2, యశోదా నిలయం, ప్రగతి నగర్, రామంతపూర్, హైదరాబాద్ – 500013.

హామీదారుల పేర్లు: **(1) శ్రీ ఆర్.మహేందర్ రావు తండ్రి శ్రీ ఆర్. వెంకట్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ – 507003. **(2) శ్రీ ఆర్.మనోహర్ రావు తండ్రి శ్రీ ఆర్.వెంకట్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ – 507003. **(3) శ్రీ జి. నవీన్ కుమార్ తండ్రి శ్రీ జి. సుధాకర్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ – 507003. **(4) శ్రీమతి జి. సువర్ణ భర్త శ్రీ జి. సుధాకర్ రావు,** డి.నం. 5-60, రోడ్డు నం. 10, మధురానగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ – 507003. **(5) శ్రీమతి గోరుకంటి కవిత,** ఇ.నం. 5-60, గొల్లగూడెం రోడ్డు, మధురానగర్ కాలనీ, రోడ్డు నం.10, ఖమ్మం – 507 003. **(6) శ్రీమతి పి. జ్యోతి భర్త శ్రీ పి. పవన్ కుమార్,** డి.నం. 8-7-177/48/10/5, మిలటరీ డైరీ ఫారం ఎదురుగా, స్వర్ణధామ నగర్, సికింద్రాబాద్ – తెలంగాణ – 500011. **(7) శ్రీమతి ఆర్. జయశ్రీ భర్త శ్రీ ఆర్.మనోహర్ రావు,** డి.నం. 4-2-151/2ఐ, శ్రీనివాస నగర్, ఖమ్మం, తెలంగాణ – 507003. **(8) శ్రీ పి. పవన్ కుమార్ తండ్రి శ్రీ సత్యనారాయణ,** డి.నం. డి.నం. 8-7-177/48/10/5, మిలటరీ డైరీ ఫారం ఎదురుగా, స్వర్ణధామ నగర్, సికింద్రాబాద్ – తెలంగాణ – 500011. **(9) కుమారి పి. జాలేఖ తండ్రి శ్రీ పి.పవన్ కుమార్,** డి.నం. 8-7-177/48/10/5, మిలటరీ డైరీ ఫారం ఎదురుగా, స్వర్ణధామ నగర్, సికింద్రాబాద్ – తెలంగాణ – 500011. **(10) శ్రీ ఎం. వెంకటేశ్ గౌడ్ తండ్రి శ్రీ ఎం.సి. అగం గౌడ్,** డి.నం. 1-8-153, మెయిన్ రోడ్డు, నారాయణఖేడ్, మెదక్ జిల్లా, తెలంగాణ – 502286. **(11) శ్రీమతి ఆర్. సుమన భర్త శ్రీ ఆర్. రమేష్ బాబు,** డి.నం. 2-3-53, గాంధీగంజ్, ఖమ్మం, తెలంగాణ – 507101, **(12) శ్రీ జి. సుధాకరరావు తండ్రి స్వర్గీయ జి. రామేశ్వర్ రావు,** డి.నం. 4-2-151/2ఐ, శ్రీనివాస నగర్, వార్డు నం. 24, ఖమ్మం, తెలంగాణ – 507101. **(13) శ్రీమతి ఆర్. ఉషా రాణి భర్త ఆర్. మహేందర్ రావు,** డి.నం. 4-2-151/2ఐ, శ్రీనివాస నగర్, వార్డు నం. 24, ఖమ్మం, తెలంగాణ – 507101. **(14) శ్రీ జి.రంగారావు తండ్రి జి. నారాయణ రావు,** డి.నం. 3-277/2, శ్రీనగర్ కాలనీ, కోదాడ, నల్గొండ, తెలంగాణ – 522660. **(15) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగా రావు,** డి.నం. 3-277/2, శ్రీనగర్ కాలనీ, కోదాడ, నల్గొండ, తెలంగాణ – 522660. **(16) శ్రీ కందుల వెంకటరామయ్య తండ్రి శ్రీ జి. సర్వయ్య,** డి.నం. 6-14, వెంకటాపురం, ముదిగొండ, ఖమ్మం – 507158, **(17) శ్రీ అరుట్ల శ్రీనివాసా చార్యులు తండ్రి శ్రీ ఎ.శేషా చార్యులు,** డి.నం. 3-2-47, ఇందిరా నగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ – 507101, **(18) శ్రీ అరుట్ల శ్రీరామ్ తండ్రి శ్రీ ఎ. శ్రీనివాసా చార్యులు,** డి.నం. 3-2-47, ఇందిరా నగర్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ – 507101, **(19) శ్రీ జె. సంపత్ రావు తండ్రి శ్రీ జె. బుచ్చి గోపాల రావు,** డి.నం. 10-4/3, హెచ్ఐజీ కాలనీ, సుల్తాన్‌బజార్(?), హైదరాబాద్.

ఆస్తులను విక్రయించి రాబట్టుకొనవల్సిన బకాయి మొత్తాలు: **30.06.2017 నాటికి రూ. 29,53,80,849/-** (రూపాయలు ఇరవై తొమ్మిది కోట్ల యాభై మూడు లక్షల ఎనభై వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది మాత్రమే) **+ 01.07.2017 నుండి వర్తింపుతో** దాని పై వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు వగైరా. **NPA తేది: 28.10.2015** **డిమాండ్ ప్రకటన తేది: 30.10.2015**

స్థిరాస్తుల షెడ్యూలు

1) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగారావుకు చెందిన డాక్యుమెంట్ నం. **9025/2007 తేది: 11.12.2007** ప్రకారం తెలంగాణ నల్గొండ జిల్లా, కోదాడ, గుడిబండ రోడ్డు, బ్లాక్ నం. 4 వద్ద గల ఎల్‌పి నం. జి.పి.ఏ/బి/63/07, కోదాడ గ్రామ పంచాయతీ, సర్వే నం. 744లో 450.0 చ.గజాల మొత్తం విస్తీర్ణంగల అనగా ప్లాట్ నం. 1లో **358.0 చ.గజాలు** మరియు ప్లాట్ నం. 2లో 92.0 చ.గజాల విస్తీర్ణపు నివాస ఇంటి స్థలం యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** జి. తిరుపతయ్య స్థలం, **పశ్చిమం:** 24 అ॥ల గ్రామ పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** ఎస్. సుబ్బయ్య స్థలం, **దక్షిణం:** ప్లాట్ నం. 2

రిజర్వు ధర: రూ. 21,00,000/-	బయానా: రూ. 2,10,000/-	సమయం: మ॥ 12.30 గం. నుండి మ. 1.30 గం. వరకు

2) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగా రావుకు చెందిన డాక్యుమెంట్ నం. **4499/2008 తేది: 07.05.2008** ప్రకారం తెలంగాణ నల్గొండ జిల్లా, కోదాడ, గుడిబండ రోడ్డు, బ్లాక్ నం. 4 వద్ద గల ఎల్‌పి నం. జి.పి.ఏ/బి/63/07, కోదాడ గ్రామ పంచాయతీ, సర్వే నం. 744లో 471.0 చ.గజాల మొత్తం విస్తీర్ణంగల అనగా ప్లాట్ నం. 2లో **218.0 చ.గజాలు** మరియు ప్లాట్ నం. 3లో 253.0 చ.గజాల విస్తీర్ణపు నివాస ఇంటి స్థలం యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** జి. తిరుపతయ్య స్థలం, **పశ్చిమం:** 24 అ॥ల గ్రామ పంచాయతీ రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం. 2 **దక్షిణం:** ప్లాట్ నం. 1ఎ.

రిజర్వు ధర: రూ. 22,00,000/-	బయానా: రూ. 2,20,000/-	సమయం: మ॥ 1.00 గం. నుండి మ. 2.00 గం. వరకు

3) (ఎ) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగారావుకు చెందిన డాక్యుమెంట్ నం. **5377/2009 తేది: 09.11.2009** ప్రకారం తెలంగాణ నల్గొండ జిల్లా, కోదాడ మం॥ తమ్మరబండపాలెం గ్రామం, సనా ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన గల సర్వే నం. 350/ఎ1 & 351/ఎ1లో **132 చ.గజాల** విస్తీర్ణంగల నివాస ఇంటి స్థలం యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** 30 అ. వెడల్పు రోడ్డు, **పశ్చిమం:** నజీర్ సాహెబ్ స్థలం, **ఉత్తరం:** ప్లాట్ నం. 8, **దక్షిణం:** కొండపల్లి వద్ద ప్లాట్ నం.9.
(బి) శ్రీ జి. కమల నారాయణ రావు తండ్రి జి. రంగారావుకు చెందిన డాక్యుమెంట్ నం. **1932/2008 తేది: 29.02.2008** ప్రకారం తెలంగాణ నల్గొండ జిల్లా, కోదాడ మం॥ తమ్మరబండపాలెం గ్రామం, సనా ఇంజనీరింగ్ కాలేజీ ప్రక్కన గల సర్వే నం. 350/ఎ1 & 351/ఎ1లో **293.30 చ.గజాల** విస్తీర్ణంగల నివాస ఇంటి స్థలం యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** 30 అ. వెడల్పు రోడ్డు, **పశ్చిమం:** నజీర్ సాహెబ్ స్థలం, **ఉత్తరం:** నజీర్ సాహెబ్ ప్లాట్ నం. 7, **దక్షిణం:** విక్రయదారుల ప్లాట్ నం.9.

రిజర్వు ధర: రూ. 27,00,000/-	బయానా: రూ. 2,70,000/-	సమయం: మ॥ 1.30 గం.ల నుండి మ॥ 2.30 గం.ల వరకు

ఇ-వేలం తేది: 07.09.2017	ఆస్తుల తనిఖీ: ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదేని పని రోజున

KYC డాక్యుమెంట్లతో పాటు బయానాతో బిడ్ కొరకు దరఖాస్తు దాఖలుకు ఆఖరి తేది: 05.09.2017న సా॥ 5.00 గం.ల వరకు

బిడ్ గుణాంకం	క్ర.సం.1 నుండి 3 – రూ.25,000/- అమ్మకం పూర్తగునంత వరకు ప్రతి దానికి ఐదు నిమిషాల ఆటో టైమ్ విస్తరణతో
బయానా చెల్లింపు	SBI, SAM బ్రాంచ్ II, కాచిగూడ, హైదరాబాద్, బ్రాంచ్ కోడ్ 18359, IFSC కోడ్- SBIN0018359తో A/c నం. 35754829917 జమకు "SBI, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ బ్రాంచ్" పేరున EFT/NEFT/RTGS బదిలీ ద్వారా డిపాజిట్.

ఇ-వేలం నియమ, నిబంధనలు దిగువ విధంగా ఉన్నాయి

1) ఇ-వేలము "ఎక్కడ ఎలా ఉన్నది అలా" మరియు "ఏది ఉంటే అదే ప్రాతిపదికపై" "ఆన్‌లైన్‌లో" నిర్వహించబడును. వెబ్ పోర్టల్ www.bankeauctions.com వద్ద బ్యాంకు ఆమోదిత సర్వీసు ప్రొవైడరు M/s C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వేలము నిర్వహించబడును. ఇ-వేలము బిడ్ ఫారము, డిక్లరేషన్ ఆన్‌లైన్ వేలం అమ్మకపు సాధారణ నియమ, నిబంధనలు కలిగియున్న ఇ-వేలము టెండరు డాక్యుమెంట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా www.bankeauctions.com & www.sbi.co.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.
2) అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానము మరియు సమాచారము మేరకు ఆస్తులపై ఎట్టి బాకీ ఋణ భారములూ లేవు అయినప్పటికీ తమ బిడ్లు దాఖలు చేయుటకు ముందుగా ఆస్తికి సంబంధించి క్లెయిములు/హక్కులు/బకాయిలు మరియు వేలము వేయబడుచున్న ఆస్తులకు సంబంధించి బాకీ ఋణభారాలు, ఆస్తుల టైటిల్ గురించి ఆసక్తి గల బిడ్డర్లు స్వయంగా తమ స్వంత విచారణలు చేసుకొనవలెను. ఇ-వేలము ప్రకటన బ్యాంకు ప్రాతినిధ్యముగా అంగీకరించబడదు మరియు ఎట్టి బాధ్యతను చేపట్టుటకు అంగీకరించినట్లుగా భావించబడదు. బ్యాంకుకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో రాబోవు అన్ని బాకీ ఋణ భారములతో ఆస్తి విక్రయించబడును. ఏవిధమైన మూడవ పార్టీ క్లెయిములు/హక్కులు/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏ విధంగానూ బాధ్యులు కాజాలరు.
3) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశిత షరతులు/నిబంధనలకు లోబడి అమ్మకం ఉంటుంది.
4) ఆస్తులు రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించబడవు. అత్యధిక బిడ్డరు అమ్మకం రోజున వెంటనే బయానాతోసహా అమ్మకం ధరలో 25% చెల్లించాలి మరియు అమ్మకం యొక్క 15వ రోజున లేదా ఆలోగా లేదా అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఒప్పందం వ్రాసుకొన్న మరియు మొత్తంగా పొడిగించబడ్డ కాలంలోగా మిగిలిన అమ్మకం ధరను చెల్లించాలి. కృతార్థుడైన బిడ్డరు మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనచో అప్పటికే చెల్లించిన పూర్తి మొత్తాలు జప్తు చేయబడును మరియు ఆస్తి తిరిగి వేలంకు ఉంచబడును. విఫలుడైన బిడ్డరు ఆస్తి/మొత్తానికి సంబంధించి ఎలాంటి క్లెయిం/హక్కు కలిగి ఉండరు.
5) కృతార్థుడైన బిడ్డరు యొక్క బయానా (EMD) అమ్మకపు ప్రతిఫలం భాగం నిమిత్తం నిలిపివుంచబడుతుంది మరియు కృతార్థులుకాని బిడ్డర్ల యొక్క బయానా వాపసు చేయబడుతుంది. బయానా ఎట్టి వడ్డీ కలిగి ఉండదు.
6) ఇ-వేలం తేదీకి ముందుగా కాగోరు అర్హతగల బిడ్డర్లు M/s C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, నుండి ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ పొందవచ్చును. అధీకృత అధికారి/బ్యాంకు లేదా M/s C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏదేని ఇంటర్నెట్ నెట్‌వర్క్ సమస్య/విద్యుత్ అంతరాయం/ఏదేని ఇతర సాంకేతిక కారణాలు/వైఫల్యాలకు మొదలగువాటికి బాధ్యత వహించరు. ఇటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించేందుకు ఆసక్తిగల బిడ్డర్లు ఇ-వేలం కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొనేందుకు తగినంత పవర్ బ్యాకప్ మొదలగువాటితో వారు సాంకేతికంగా సదుపాయాలు సమకూర్చుకున్నట్లు రూఢీ చేసుకోవలసిందిగా కోరబడుచున్నారు.
7) కొనుగోలుదారు వర్తించే స్టాంపు డ్యూటీలు/అదనపు స్టాంపు డ్యూటీ/బదిలీ చార్జీలు, రుసుము మొ॥నవి మరియు ఎవరికైనా బకాయిపున్న చట్టబద్ధ/చట్టబద్ధరహిత బకాయిలు, పన్నులు, రేట్లు, మదింపు చార్జీలు, రుసుములు మొదలగునవి అన్నీ కూడా భరించాలి.
8) అధీకృత అధికారి/బ్యాంకు అత్యధిక ఆఫరు అంగీకరించుటకు బద్ధులు కారు మరియు ఏదేని లేదా అన్ని ఆఫర్(ల)ను అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు లేదా ఇ-వేలం నిలిపివుంచేందుకు/వాయిదావేసేందుకు/ రద్దుచేయుటకు లేదా అవసరమైనచో ముందస్తు ప్రకటన లేకుండా అమ్మకపు నియమ నిబంధనలలో దేన్నైనా మార్పు చేయుటకు మరియు ఎట్టి కారణం తెలుపకుండా ఏ దశలోనైనా వేలం ప్రొసీడింగ్స్ నుండి ఏదేని ఆస్తి లేదా దానిలోని భాగం ఉపసంహరించుటకు సంపూర్ణ హక్కు కలిగివున్నారు.
9) అమ్మకం సర్టిఫికేట్ కొనుగోలుదారు(లు)/దరఖాస్తుదారు(ల) పేరున మాత్రమే జారీచేయబడుతుంది మరియు ఏ ఇతర పేర్లపై జారీచేయబడదు.
10) ఈ విక్రయం ఆదాయం పన్ను చట్టంలోని సెక్షన్ 194-IA ప్రొవిజన్ల క్రింద ఉంటుంది.
11) ఏదేని స్పష్టీకరణ లేదా తదుపరి వివరాల కొరకు, అమ్మకం ఇతర వివరాలకు సంబంధించి కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ శాఖ-II, 1వ అంతస్తు కమ్యూనిటీ అమెనిటీ సెంటర్, TSRTC బస్టాండ్, కాచిగూడ, హైదరాబాద్-500027, T.S, ఫోన్ నం.040-23147107ని సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ వారి ఆమోదిత రికవరీ ఏజెంట్, M/s. తిరుమల ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ రికవరీ ఏజెన్సీ, హైదరాబాద్. టెలిఫోన్ నం.040-24062345, సెల్ నం.99512 43449, 93475 44200 కూడా సంప్రదించవచ్చును. & బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s. C-1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, బిల్డింగ్ నం. 301, ఉద్యోగ్ విహార్, ఫేజ్ -2, గల్ఫ్ పెట్రోకెమ్ బిల్డింగ్, గుర్గాన్, హర్యానా-122015. ఇవేలం విధానంపై ఏదేని సమాచారం కొరకు హెల్ప్‌లైన్ నం. +91-120-4302020/21/22/23/24, +91-9700333933, ఇమెయిల్ ID:support@bankeauctions.com మరియు bikkina.gandhi@c1india.com ను సంప్రదించగలరు.

గమనిక : ఇ-వేలము తేదీకి ముందుగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనిచో పైన తెలుపబడిన తేదీన ఆస్తుల ఇ-వేలపు అమ్మకము నిర్వహించబడునని సదరు ఋణము యొక్క ఋణగ్రహీత/హామీదారులకు కూడా ఇది ప్రకటన.

తేది: 19.08.2017, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా SAMB-II, హైదరాబాద్

మోడల్ స్కూల్‌లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

బొమ్మలరామారం : మండల పరిధిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని అంబాటి శోభారాణి తెలిపారు. 6వ తరగతి విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో సంప్రదించాలని కోరారు. 6వ తరగతిలో 1, 7వ తరగతిలో 2, 9వ తరగతిలో 1, 10వ తరగతిలో 4, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 1, బైపీసీలో 7, ఎంఈసీలో 17 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్ల భక్తి కోసం ఈ నెల 24వ తేదీ వరకు అడ్మిషన్లు తీసుకుంటామని తెలిపారు.

మొక్కలను పరిశీలించిన పీడీ

యాదాద్రి రూరల్ : హరితహారంలో భాగంగా మండలంలోని వంగపల్లి, మహబూబ్‌పేట, స్థానిక ఉన్నత పాఠశాలలోని మొక్కలను పీడీ శ్యామల సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 1.32కోట్ల మొక్కలు నాటాలనే ఆదేశాలు ఉన్నా ఇప్పటి వరకు 40శాతం మొక్కలు మాత్రమే నాటారన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున మిగితా మొక్కలను త్వరలో నాటిస్తామన్నారు. ఆమె వెంట ఏపీవో శ్రీనివాస్ ఉన్నారు.


ఆర్డీవోకు సమస్య వివరిస్తున్న నాయకులు

ఒప్పందాల ఉల్లంఘనపై ఆర్డీవోకు ఫిర్యాదు

యాదాద్రి రూరల్ : యాదాద్రి కొండపైకి స్థానిక ఆర్టీసీ రోజుకు రెండు బస్సులను మాత్రమే నడుపాలని జిల్లా అధికారుల ఆదేశాలు, అఖిలపక్ష నాయకుల ఒప్పందాలను ఉల్లంఘించి డీఎం యథావిధిగా నాలుగు బస్సులు నడుపుతున్నారని ఆటో కార్మిక జేఏసీ నాయకులు సోమవారం ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ 2నెలలు పోరాడి సాధించికున్న హక్కులను డీఎం ఉల్లంఘించి కార్మికుల పొట్టలు కొడుతున్నాడని విమర్శించారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా న్యాయం చేస్తానని ఆర్డీవో హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో జేఏసీ నాయకులు రాజు, గుండు సాయిలు, ఎస్‌కె.మల్సూర్‌పాష, దేవేందర్, మొగులయ్య, శివ్వయ్య ఉన్నారు.



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

యాదాద్రి రూరల్ : ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గుట్ట సర్పంచ్ బూడిద స్వామి ప్రజల కు సూచించారు. పా రిశుధ్య వారోత్సవాల్లో భాగంగా మండలం లోని కొత్తగుండ్లపల్లి గ్రా మంలో సోమవారం పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తాచె దారం పరిసరాల్లో వేయ కుండా చెత్త కుండీల్లోనే వేయాలని సూచించారు. ఆయనతో పాటు ఈవో నర్సింహారెడ్డి, వార్డు సభ్యురాలు ఆండాలు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

యాదాద్రి రూరల్ : యాత్ర స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సురుపంగ శివలింగాన్ని తెలంగాణ అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో గుట్టలో సోమవారం ఘనంగా సన్మానించారు. సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవలు అందించినందుకు ఆయన్ని సన్మానించినట్లు సంఘం కన్వీనర్ పులెపాక భిక్షపతి తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కందుల మల్లేశం, చల్లూరి యాదగిరి, బూడిద సురేందర్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌కు దరఖాస్తుల ఆహ్వానం

తుర్కపల్లి : 2017- 18 విద్యాసంవత్సరానికి గాను తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో పదో తరగతిలో చేరేందుకు అడ్మీషన్లు ప్రారంభమైనట్లు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పి.శేషగిరిరావు తెలిపారు. అనివార్య కారణాల వల్ల చదువుకు దూరమైన, బడి మధ్యలో మానేసిన వారికి, రెగ్యులర్ పాఠశాలలో సగంలో ఫెయిల్ అయిన వారు అడ్మీషన్లు పొందవచ్చని తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన వారందరూ ఓపెన్ స్కూల్‌లో చేరవచ్చని పేర్కొన్నారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా సెప్టెంబర్ 8వ తేదీ వరకు అడ్మీషన్‌ను పొందవచ్చని తెలిపారు. సంబంధిత వివరాల కొరకు తుర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పెసరు లింగారెడ్డి 9010292500 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అసంపూర్తిగా రజక కమ్యూనిటీ హాల్


అసంపూర్తిగా ఉన్న రజక కమ్యూనిటీ హాల్ భవనం

- ప్రారంభించి నాలుగేళ్లయినా పూర్తికాని వైనం
- ఎమ్మెల్యే ఆదేశాలు బేఖాతరు
- త్వరగా పూర్తి చేయాలని రజక కులస్తుల వేడుకోలు

(ఆత్మకూరు(ఎం))

మండల కేంద్రంలో రజక సంఘానికి చెందిన కమ్యూనిటీ హాల్ నాలుగేళ్లుగా అసంపూర్తిగా ఉంది. గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్ సొంత ని. దులు రూ.2లక్షలతో మండల కేంద్రంలో రజక సంఘం భవన నిర్మాణం చేపట్టారు. కేటాయించిన నిధులు సరిపోక అదనంగా మరో రూ.40వేలు ఖర్చు చేసినట్టు సదరు కాంట్రాక్టర్ తెలిపారు. అయినా భవనం అసంపూర్తిగానే మిగిలింది. కమ్యూనిటీ హాల్‌కు ప్లాస్టింగ్ చేయకపోవడంతో పాటు ప్రహరీ, తలుపులు లేవు. దీంతో చుట్టుపక్కల ప్రజలు కమ్యూనిటీ హాల్‌ను పశువుల పాకగా ఉపయోగించుకుంటున్నారని రజక కులస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అసంపూర్తిగా ఆగిపోయిన భవనానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని అధికారులకు ఎన్నోమార్లు విన్నవించినా పట్టించుకోవట్లేదని సంఘం నాయకులు ఆరోపించారు. మండల కేంద్రంలో నాలుగేళ్లుగా అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై స్థానిక అధికార పార్టీ నాయకులు సైతం పట్టించుకోవట్లేదని ఆరోపిస్తున్నారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఆగిపోయిన భవనాలను వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తిగా ఆగిపోయిన రజక సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరుతున్నారు.

భవనం పూర్తి చేస్తే బాగుంటుంది



అసంపూర్తిగా ఆగిపోయిన కమ్యూనిటీ భవనంతో సంఘం సభ్యులు ఇబ్బందులు పడుతున్నాం. స్థానిక ఎమ్మెల్యే స్పందించి నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తి చేయించాలి. భవనం పూర్తయితే పలు కార్యక్రమాలకు ఉపయో గపడుతుంది.

- ఎ.యాదయ్య, రజక సంఘం గౌరవ అధ్యక్షుడు

సత్యప్రకాశానంద ఆశ్రమంలో శాంతి హోమం

తుర్కపల్లి : మండలంలోని ముల్కలపల్లి గ్రామ పరిధిలో ఉన్న శ్రీ సత్యప్రకాశానంద ఆశ్రమంలో లోక కల్యాణార్థం సోమవారం శాంతి హోమం చేశారు. దేవతలను, యాగశక్తులను పూజించడంలో భాగంగా శాంతి హోమం నిర్వ హించి పూజలు చేశారు. ఇలా ఆరాధించిన భక్తులందరికీ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు సౌభాగ్యం లభిస్తుందని వేద పండితుడు విఠల్‌శర్మ తెలిపారు. డాక్టర్ చెన్న కిష్టయ్య విమల దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.


హోమంలో పాల్గొన్న డాక్టర్ నందకిష్టయ్య దంపతులు

లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణ

ఆలేరు : పట్టణానికి చెందిన మొరిగాడి కృష్ణను లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాండు రంగారావు సోమవారం లేఖ పంపారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించినందుకు గాను రాష్ట్ర అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

అండర్ బ్రిడ్జి కోసం టీడీపీ ఆధ్వర్యంలో 27న ధర్నా


సమావేశంలో మాట్లాడుతున్న బండ్రు శోభారాణి

ఆలేరు : హైవే బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ టీడీపీ ఆధ్వర్యంలో ఈ నెల 27న ధర్నా నిర్వహించనున్నట్లు ఆ పార్టీ తెలుగు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బండ్రు శోభారాణి తెలిపారు. ఆలేరులో సోమవారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. హైవే బైపాస్ పనులు చేపడుతున్న అధికారులు అండర్‌పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయక వాహనాదారులు, ప్రజలు ప్రమాదాలకు గురవుతు న్నారన్నారు. బైపాస్‌పై అండర్ బ్రిడ్జి పనులు జరిపించేంత వరకు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. ధర్నాకు అన్ని రాజకీయ పక్షాలు, ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అమరేందర్‌రెడ్డి, సలీం, జెట్ట సిద్దులు, నాయకులు ఆరె.రాములు, దానయ్య, బండ శ్రీనివాస్, వెంకటేశ్, ఆంజనేయులు, సంతోష్ పాల్గొన్నారు.

రేపటి నుంచి విశ్వబ్రాహ్మణుల కుటుంబాల సర్వే

ఆత్మకూరు(ఎం) : మండలంలోని విశ్వ బ్రాహ్మణ కుటుంబాల స్థితిగతులపై ఈనెల 23 నుంచి 30వరకు సర్వే నిర్వహించనున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు చెంగోజు వీరాచారి తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్వ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వేతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 12న ఓ టీవీ ఛానల్‌లో శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి, ఆయన మనుమరాలు ఈశ్వరీ మాత గురించి అనుచిత వ్యాఖ్యానాలు, తప్పుడు కథనాన్ని ప్రసారం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. భక్తుల మనో భావాలు దెబ్బతీసిన ఆ టీవీ ఛానల్ యజమాని బేషరతుగా విశ్వ బ్రాహ్మణ కుటుంబాలకు క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు. 50ఏళ్లు నిండిన విశ్వ బ్రాహ్మణులకు పింఛన్ సదుపాయం కల్పించాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి నంగునూరి రమేష్, కోశాధికారి కొత్తోజు యశ్వంత్, సలహాదారులు ఎస్.విజయ్‌కుమార్, ఎన్.సత్యనారాయణ, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వీరాచారి

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ16, సొరకాయ10, టమాట50, చిక్కుడు40, క్యాప్సికం40, మిర్చి(సన్న)30, మిర్చి(దొడ్డు)40, క్యారెట్54, క్యాబేజీ16, బెండ24, దొండ16, చామగడ్డ32, బీర30, కాకర30, ఆలుగడ్డ18, వంకాయ36, బీట్‌రూట్32, గోకర32, బీన్స్56, ఉల్లిగడ్డలు తెల్లవి-32, ఎర్రవి-28.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

అవార్డు గ్రహీతలకు సత్కారం

భువనగిరి టౌన్ : జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతలైన గిరిజన ఉద్యోగులను లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పిఎస్) ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఘనంగా సత్కరించారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిల్లా ఉత్తమ అధికారిగా అవార్డు స్వీకరించిన డిసీహెచ్‌వో, భువనగిరి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోట్యానాయక్, కలెక్టర్ జూనియర్ అసిస్టెంట్ డి.నరేష్‌నాయక్‌ను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఇన్‌చార్జి బానోతు భాస్కర్ నాయక్, జిల్లా కన్వీనర్ రాములునాయక్, బి.నరేందర్‌నాయక్, బి.శంకర్‌నాయక్ గోపి నాయక్, రాజేందర్ నాయక్, అఖిల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ముంపు గ్రామంలోనే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి

భువనగిరి కలెక్టరేట్ : బస్వాపురం వద్ద నిర్మిస్తున్న ప్రాజెక్టు ముంపు గ్రామం బీయన్ తిమ్మాపురంలోనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలని కాంగ్రెస్, సీపీఎం, యువ తెలంగాణ పార్టీల నేతలు వేర్వేరుగా సోమవారం కలెక్టర్ అనితారామచంద్రన్‌కు వినతిపత్రం అందించారు. ముంపు గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపడితే నిర్వాసితుల కష్టనష్టాలు తెలుసుకునే వీలంటుందన్నారు. అదే విధంగా గతంలో నిర్ణయించిన 0.8టీఎంసీల సామర్థ్యం మేరకు ప్రాజెక్టు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం డీ.జహంగీర్, కొండమడుగు నర్సింహ, దయ్యాల నర్సింహ, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు కోట పెద్దస్వామి, బీసుకుంట్ల సత్యనారాయణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎడమ బాలకృష్ణ, నాయకులు తాడూరి నర్సింహ, యువ తెలంగాణ రాష్ట్ర నాయకుడు తాడూరి కృష్ణ, కుశంగుల రాజు, కస్తూరి పాండు, రత్నపురం శ్రీను ఉన్నారు.


బాధితురాలికి చెక్కు అందిస్తున్న నాయకులు

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యసేవలు

భువనగిరి రూరల్ : నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సేవలందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మాకోలు లావణ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా మెరుగైన వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.40వేల చెక్కును బాధితురాలికి సోమవారం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ స్వామి, ఎంపీటీసీ జక్కుల స్వామి, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గౌటి సతీష్, మాకోలు సతీష్, రాంపల్లి చంద్రంగౌడ్ పాల్గొన్నారు.

పంచాయతీకి వాటర్‌ట్యాంకర్ అప్పగింత

భువనగిరి రూరల్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొనడంతో జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ తన సొంత నిధులతో వాటర్ ట్యాంకర్ కొనుగోలు చేసి గ్రామ పంచాయతీకి అప్పగించారు. నీటి సమస్య ఉన్నందున దాత సహకారంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నట్టు సర్పంచ్ కొండ స్వామి తెలిపారు.


వాటర్‌ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్న దృశ్యం

ప్రజావాణికి వినతుల వెల్లువ


జేసీకి వినతిపత్రం అందిస్తున్న ఫిర్యాదుదారులు

భువనగిరి కలెక్టరేట్ : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన బాధితులు కలెక్టర్ అనితా రామచంద్రన్ వినతులు స్వీకరించారు. ఆమె వెంట జేసీ జి.రవినాయక్‌తో పాటు డీఆర్‌వో రావుల మహేందర్‌రెడ్డి, డీఆర్‌డీ ఏ.వెంకట్రావ్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం

గ్రామంలో స్వీపర్, బిల్ కలెక్టర్, కారోబార్ కమిటీ వంటి విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది చాలీచాలని వేతనంతో దుర్భర జీవనం గడుపుతున్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని మాకు జీతభత్యాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి.

అమ్మ ఆశ్రమానికి బియ్యం పంపిణీ చేయాలి

- అమ్మనాన్న ఆశ్రమ నిర్వాహకులు, చౌటుప్పల్

మతిస్థిమితం కోల్పోయి రోడ్డున పడ్డ వారికి ఆశ్రమం కల్పించి చేరదీస్తున్న అమ్మానాన్న ఆశ్రమానికి ప్రభుత్వ పరంగా సబ్సిడీ బియ్యం , నిత్యావసర సరుకులను ఉచితంగా అందించి ఆదుకోవాలి.

అధికంగా వచ్చిన బిల్లు మాఫీ చేయాలి



మా ఇంటికి సంబంధించిన కరెంటు బిల్లు రూ.17,510గా తప్పు వచ్చింది. తప్పుగా వచ్చిన బిల్లు మాఫీ చేయాలని నాలుగేళ్లుగా తిరుగుతున్నా అధికారులు స్పందించట్లేదు. కలెక్టర్ జోక్యం చేసుకుని నాకు న్యాయం చేయాలి.

- పి.వెంకటయ్య, జైకేసారం(గ్రా), చౌటుప్పల్(మం)

ఆన్‌లైన్‌లో నమోదు చేయండి

చేనేత వృత్తి నమ్ముకుని జీవనం గడుపుతున్నాం. మాకు జియోట్యాగింగ్ చేసి నెంబర్ ఇచ్చారు. కానీ మా పేర్లు ఆన్‌లైన్‌లో చూపించడం లేదు. కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలి.

- చేనేత కార్మికుడు, కొరటికల్(గ్రా), ఆత్మకూర్(మం)



పైళ్ల ఫౌండేషన్ సేవలు అభినందనీయం : టీజీఏ

భువనగిరి రూరల్ : పైళ్ల ఫౌండేషన్ ద్వారా ఉచితంగా వాటర్‌క్యాన్లు పంపిణీ చేయడం అభినందనీయమని తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి సురేందర్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సొంత నిధులతో పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని నమాత్‌పల్లి గ్రామస్థులకు సోమవారం వాటర్‌క్యాన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.లక్ష్మమ్మ, ఉప సర్పంచ్ బత్తిని లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణగౌడ్, టీఆర్ఎస్ నాయకులు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, మొలుగు లక్ష్మయ్య, జిట్టా లక్ష్మారెడ్డి, కె.భిక్షపతి, ఎల్లంల బాలమల్లేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.


వాటర్ క్యాన్లు పంపిణీ చేస్తున్న నాయకులు

సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ 1నుంచి సామూహిక సెలవు


డీఏవోకు సామూహిక సెలవుల పత్రాలు అందిస్తున్న ఏఈవోలు

భువనగిరి రూరల్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా పరిధిలోని ఏఈవోలు సోమవారం జిల్లా వ్యవసాయాధికారి పి.హరినాథ్ బాబుకు సోమవారం సామూహిక సెలవుల పత్రాలు అందించారు. ఏఈవోలకు కంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో సెప్టెంబర్ 1నుంచి సామూహిక సెలవులకు వెళ్తామన్నారు. ముందుగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శ్రవణ్‌కుమార్, కార్యదర్శి అబ్దుల్ రఫీ, నాయకులు రాకేష్, భవాని, శ్రీనివాస్, వెంకటరమణ, లింగస్వామి, అంజన్ కుమార్, మనీ పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

భువనగిరి టౌన్ : మహిళల భద్రత, సత్వర న్యాయం కోసం జిల్లా కేంద్రంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం డీసీపీ పివై.గిరికి వినతిపత్రం అందించారు. జిల్లా కేంద్రంలో మహిళల సంచారం పెరిగిందని, అదే సమయంలో వారి భద్రతకు ముప్పు పొంచి ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే బస్టాండ్ తదితర జనసామర్థ్యం గల ప్రాంతాలలో పోలీసు పికెటింగ్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రత్నపురం పద్మ , జిల్లా ప్రధాన కార్యదర్శి రేష్మ, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు, దుర్గాపతి చంద్రమ్మ, కొడారి వెంకటేశ్, నిశంగి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

అనారోగ్యంతో యువకుడి మృతి

భువనగిరి క్రైం : అనారోగ్యంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని అనాజిపురం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. అదే గ్రామానికి చెందిన బొల్లెపల్లి నర్సింహ(30) రోజువారీ కూలీ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చిన్నరావులపల్లికి చెందిన వర్షితతో 8నెలల క్రితం వివాహం జరిగింది. ఆదివారం రాత్రి ఒక్కసారిగా పిట్స్ వచ్చి అనారోగ్యానికి గురయ్యాడు. ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 22-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ

ఇండేన్ ఆగస్టు16 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 16, సొరకాయ14, టమాట44, చిక్కుడు36, క్యాప్సికం34, గోకరకాయ22, మిర్చి (లావు)28, మిర్చి (సన్న)28, క్యారెట్40, క్యాబేజీ15, బిన్నీస్34, బెండకాయ20, దొండకాయ22, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ20, బీరకాయ20, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ35, కీర18, ఉల్లిపొరక14, వంకాయ18.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి

ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద

గ్రామంలో ఒకే గణపయ్య

● పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహం ప్రతిష్ఠ ● ప్రజలంతా ఐక్యమత్యంతో ఉండాలని నిర్ణయం

రామన్నపేట : గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించడానికి గ్రామంలో ఒకే ఒక గణేష్ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి మండలంలోని మునిపంపుల గ్రామస్తులంతా ఏకమై నిర్ణయించారు. నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా ప్రతియేటా వేల రూపాయలు ఖర్చుతో గ్రామంలోని పలు వీధుల్లో గణేష్ మండపాలను ఏర్పాటు చేసేవారు. ఈ సంవత్సరం సాంప్రదాయ పద్ధతిలో కులాలకు, పార్టీలకు అతీతంగా ఒకే ఒకచోట విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలంతా సమావేశమై నిర్ణయించారు. గ్రామంలో తరచూ పార్టీలతో పాటు వ్యక్తిగత తగాదాలతో ఘర్షణలు జరుగుతుండేవని, ప్రజలంతా ఐక్యంగా ఉండడానికి గ్రామపెద్దలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పలువురు తెలిపారు. గణేష్ విగ్రహాన్ని గ్రామంలో నూతనంగా నిర్మించిన ఉమామహేశ్వర గణపతి అభయాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని పరిరక్షించడానికై కట్టుబడి ఉండాలనే నిర్ణయం తీసుకున్నామని ప్రజలు తెలిపారు. మండపాల వద్ద శాంతియుతంగా భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



మునిపంపుల గ్రామ ముఖచిత్రం

గ్రామం ఆదర్శవంతంగా ఉండాలని నిర్ణయించాం



గ్రామం ఆదర్శవంతంగా ఉండేలా ఒకే విగ్రహం ఏర్పాటు చేసేలా గ్రామస్థులంతా ఏకమై నిర్ణయించాం. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలి.

– కె.వెంకటేశ్వరచారి, మునిపంపుల ఎంపీటీసీ

జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య

● ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

భువనగిరి టౌన్ : అక్రిడిటేషన్ గల జర్నలిస్టుల పిల్లలకు జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలో ఉచిత విద్య అందనుంది. ఈ మేరకు కలెక్టర్ అనితారామచంద్రన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అక్రిడిటేషన్ గల జర్నలిస్టు పిల్లలందరికి ఉచితంగా విద్యనందించాలని జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల యాజమా న్యాలను ఆమె ఆదేశించారు. తమ పాఠశాలలో చదువుతున్న జ ర్నలిస్టుల పిల్లల వివరాలను త్వరలో అందించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. కలెక్టర్ ఉత్తర్వుల జారీపై టీయూడబ్ల్యూ జే(ఐజేయూ)జిల్లా కన్వీనర్ జీవీ.శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పక్షాన కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

గో రక్షణ చట్టంపై అవగాహన సదస్సు రేపు

భువనగిరి టౌన్ : గోరక్షణ చట్టం-1965పై భువనగిరిలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి (హెచ్‌డీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కొట్టెగొమ్ముల రవీందర్‌రెడ్డి తెలిపారు. భువనగిరిలో సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సదస్సులో హైదరాబాద్ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, ప్రముఖ న్యాయవాదులు, ధర్మ ప్రచారకులు గోరక్షణ చట్టంపై అవగాహన కల్పిస్తారన్నా రు. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే చట్టం అమలుకావడం లేదన్నారు. సమావేశంలో హెచ్‌డీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రచ్చ సురేష్, సంఘటనా కార్యదర్శి పబ్బోజు శ్రీనివాస్, గుజ్జ సోంనర్సయ్య, సుదర్శన్‌రెడ్డి, ఉదయగిరి రాజశేఖర్ పాల్గొన్నారు.

శిథిల భవనాల్లోని పాఠశాలలను తరలించాలి : కలెక్టర్



సమావేశంలో కలెక్టర్ అనితారామచంద్రన్

ఆంధ్రజ్యోతి- యాదాద్రి : జిల్లాలోని శిథిలావస్థలో గల పాఠశాలలు, హాస్టల్స్‌ను వెంటనే వేరేచోటికి తరలించాలని కలెక్టర్ అనితా రామచంద్రన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో ఆమె మాట్లా డారు. వర్షాలు కురుస్తున్నందున పాడుబడి, శిథిలమైన భవ నాలు కూలిపోయి ప్రమాదం ఉన్నందున అటువంటివాటిని గుర్తించాలన్నారు. వాటిని వేరే చోటికి తరలించడంలో అధి కారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మండల ప్రత్యే కాధికారులు ఆయా మండలాల్లో గొర్రెల పంపిణీ తీరును పరిశీలించి ఏ మేరకు జరిగిందో లబ్ధిదారుల నుంచి వివరా లు సేకరించాలని పేర్కొన్నారు. తట్టు, రూబెల్లా టీకేల కార్యక్రమాన్ని పరిశీలించాలని కోరారు. హరితహారం కార్యక్రమంలో వివిధ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలను అకస్మిక తనిఖీ చేశారు. లక్ష్యాల్లో వెనుకబడిన నీటిపారుదల, ఎక్సైజ్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖలు తమ లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. సోమవారం ప్రజావా ణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి 36 అర్జీలను స్వీకరించినట్టుగా తెలిపారు. సమావేశంలో జేసీ రవినాయక్, డీఆర్‌వో మహేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో వెంకట్రావ్ పాల్గొన్నారు.

కేసీఆర్ రైతుల పాలిట కల్పవృక్షం : సునీత

యాదాద్రి రూరల్ : సీఎం కేసీఆర్ రైతుల పాలిట కల్ప వృక్షమని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామ హేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గుట్టలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి రైతులు, టీఆర్‌ఎస్ ముఖ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులకు రుణమాఫీ, 24గం టల కరెంట్, పంటలకు ఎకరానికి రూ. 4వేల చొప్పున ఉచిత ంగా రైతుల ఖాతాల డబ్బులు జమచేయడం, ఎరువులకు కొరత లేకుండా అందించడం వంటి పథకాలతో సీఎం కేసీఆర్‌కు కర్షకరత్నం జాతీయ అవార్డు వచ్చిందన్నారు. ఈ అవార్డు తె లంగాణకే గర్వకారణమని పేర్కొన్నారు. నియోజకవర్గం గందమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్ల ద్వారా ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తున్నందుకు రైతులు సీఎం కేసీఆర్‌ను పౌరసన్మానం చేయాలని తీర్మానం చేసి తనకు అందించారని, ఈ విషయాన్ని సీఎస్‌తో సీఎంను కోరుతామని పేర్కొన్నారు. అక్టోబర్ సీఎం గుట్టకు వచ్చే అవకాశం ఉన్నందున అవకాశం లభించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి, టీఆర్‌ఎస్ ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి ఆరె. యాదగిరిగౌడ్, టీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, కాటబత్తిని ఆంజనేయులు, గడ్డమీది రవీందర్ గౌడ్, ఆకవరం మోహనరావు, రైతులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విప్ సునీతామహేందర్‌రెడ్డి

చవితి, బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

భువనగిరి టౌన్ : వినాయక చవితి, బక్రీద్ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని రాచకొండ కమిషనరేట్ డీసీపీ పివై.గిరి ప్రజలకు సూచించారు. జిల్లాకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన శాంతిసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై వచ్చే నెల 3న నిమజ్జనం, 2న బక్రీద్ పండుగలు రానున్నందున అన్ని వర్గాలు సామరస్యంగా వ్యవహరించాలన్నారు. పండుగలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు, సీసీ కెమెరాలతో పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. గణేష్ మండపాల నిర్వహకులు విధిగా అనుమతులు పొందాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మునిసిపల్ చైర్‌పర్సన్ సుర్వి లావణ్య మాట్లాడుతూ ఉత్సవాలను సామర స్యంగా జరుపుకుని భువనగిరి ప్రతిష్టను పెంచాలన్నారు. ఉత్సవాల నిర్వహణకు మునిసిపాలిటీ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఆర్డీవో భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు డీఎన్.చారి మాట్లాడుతూ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహిస్తామని, నిబంధనల పేరిట అధికారులు ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో తమ వంతుగా భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని మైనార్టీ సంఘం ప్రతినిధులు తెలిపారు. అయితే డీజేల వినియోగానికి పోలీసులు అనుమ తించకపోవడం, విగ్రహాల ప్రతి ష్టాపనకు, విద్యుత్ వినియో గానికి ముందస్తు అనుమతులు విధిగా పొందాలంటూ అధికారులు సూచించడంపై ఉత్సవాల నిర్వాహకులు అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆంక్షల నడుమ పండు గలను జరుపుకోవాలని అంటున్నారని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ నెల 27న గణేష్ మండపాల నిర్వాహకులు, అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్టు ఉత్సవ సమితి ప్రతినిధులు తెలిపారు. సమావేశంలో ఆర్డీవో ఎంవీ.భూపాల్‌రెడ్డి, మునిసిపల్ కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి, ఏసీపీ ఎస్.మోహన్‌రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ ఎం.ఎ.రషీద్, సీఐలు ఎం.శంకర్‌గౌడ్, రఘువీరారెడ్డి, అగ్నిమాపకశాఖ అధికారి రాఘ వరెడ్డి, ట్రాన్స్‌కో టౌన్ ఏఈ భిక్షపతి, ఉత్సవ సమితి ప్రతిని ధులు, మైనార్టీ నాయకులు, మునిసిపల్ కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు, ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ పీవై.గిరి

పోరెడ్డికి జీవీఆర్ ఆరాధన పురస్కారం



ఆలేరు : పట్టణానికి చెందిన కవి, ఉపాధ్యా యుడు, సాహితీ సంస్థ తేజా ఆర్ట్స్ క్రియేషన్ అ. ధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్యను హైదరాబా ద్‌కు చెందిన ప్రముఖ సాహితీ సేవా సంస్థ జీవీఆర్ ఆరాధన పురస్కారానికి ఎంపిక చేసింది. విద్యారంగానికి ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రకటించింది. సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లోని శ్రీ త్యా గరాయ గాన సభలో నిర్వహించే కార్యక్రమంలో పురస్కారాన్ని దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ పాలకుర్తి మధుసూదన్‌రావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ద్యానశాస్త్రి అందించనున్నట్లు సంస్థ అధ్యక్షుడు పి.వెంకట్‌రెడ్డి తెలిపారు. పోరెడ్డి ఓయూ నుంచి ఎంఎ, ఎంఫిల్, పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభు త్వ పాఠశాలల విద్యా పుస్తక రచయితగా వ్యవహరిస్తున్నారు. పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే పలు కార్యక్రమాలకు వక్తగా పాల్గొంటూ విద్యార్థులకు సూచనలు అందిస్తున్నారు.

విద్యుత్ శాఖలో ముగ్గురు ఏడీఈల బదిలీ

నల్లగొండ టౌన్ : విద్యుత్ శాఖ ఉమ్మడి సర్కిల్ పరిధిలో ముగ్గురు ఏడీఈలను బదిలీ చేస్తూ ఆ సంస్థ సీఎండీ రఘుమారెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నల్లగొండ సర్కిల్ కార్యాలయంలో పని చేస్తున్న కమర్షియల్ ఏడీఈ సీహెచ్.ప్రవీణ్‌కుమార్‌ను కరీంనగర్ సర్కిల్ పరిధిలో గల ఎల్బీ నగర్ ఆపరేషన్స్ ఏడీఈగా, టెక్నికల్ ఏడీఈగా పని చేస్తున్న పద్మను రామన్నపేటకు బదిలీ చేశారు. ఇప్పటివరకు రామన్నపేట ఏడీఈగా పనిచేస్తున్న నాగిరెడ్డిని ఇటీవల పునర్విభజన అనంతరం కొత్తగా ఏర్పాటైన చౌటుప్పల్ సబ్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. అయితే నల్లగొండ సర్కిల్ కార్యాలయంలో పని చేస్తూ బదిలీపై వెళ్లిన కమర్షియల్, టెక్నికల్ ఏడీఈల స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు.

29న టీ-మాస్ ఆవిర్భావ సభ

భువనగిరి టౌన్ : వెనుకబడిన అన్ని వర్గాల అభివృద్ధిపై పోరాడేందుకు ఏర్పాటు చేసిన టీ-మాస్ ఆవిర్భావ సభను ఈ నెల 29న భువనగిరిలో నిర్వహించనున్నట్లు సీఐటీయు జిల్లా కార్యదర్శి దాసరి పాండు తెలిపారు. భువనగిరిలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్లపై డబ్ల్యూహెచ్‌వో ప్రతినిధి పర్యవేక్షణ

మోటకొండూర్ : మండల పరిధిలోని సందెపల్లి, మాటూర్, ఇక్కుర్తి, శ్యామాపూర్ గ్రామాల్లోని 320మంది విద్యార్థులకు పీహెచ్‌సీ సిబ్బంది సోమవారం ఎంఆర్ వ్యాక్సిన్లు అందించారు. ఎంఆర్ వ్యాక్సిన్ల పర్యవేక్షణలో భాగంగా డబ్ల్యూహెచ్‌వో (వర్ల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) ప్రతినిధి వి.అభిశిక్త వ్యాక్సిన్ వేస్తున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించి పని తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలను సలహాలను ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రవణ్‌కుమార్, విజయలక్ష్మి, వినోద్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

గాల్లో తేలినట్టుందే!



ఎయిర్‌బస్
ప్రయాణం డైరెక్టర్ల కల
అధ్యయనం పేరిట
పర్యటనకు యోచన
సహకార వ్యవస్థలేని చోటికి
వెళ్లాలన్న నిర్ణయంపై విమర్శలు
బోనస్ కోసం అడ్డుపడుతున్న
ఉద్యోగులు
అధికారుల నిర్ణయాలపై ఆర్బీఐ నజర్!
ఇదీ డీసీసీబీ కహానీ...

(నల్లగొండ)

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని 30 బ్రాంచ్‌లు, 107 సొసైటీల పరిధిలో లక్షన్నర మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. దేవరకొండ బ్యాంకులో జరిగిన రూ.12కోట్ల అక్రమాలు మొదలు ఇప్పటి వరకు జరుగుతున్న లోపాలు సరిదిద్దే ఆలోచనకు సహకార అధికారులు రాకపోగా, వారిపై చర్యలు తీసుకొని పాలనను గాడిలో పెట్టాలన్న ఆలోచనకు పాలకవర్గానికి లేకపోవడం చర్చనీయాంశమైంది. మరో ఆరునెలల్లో ప్రస్తుత పాలకవర్గం గడువు పూర్తి కానుంది. ఆ తర్వాత ప్రత్యేక అధికారి పాలన వస్తుందా, లేక పాలకవర్గం గడువు పెంచుతారా అన్నది పక్కనపెడితే లక్షన్నర రైతుల సంక్షేమం కోసం ఉన్న కొద్ది సమయంలో చర్యలు తీసుకోవాలన్న ఆలోచనను డైరెక్టర్లు మరిచి అధ్యయనం పేరిట విమానం ఎక్కాలన్న కుతూహలాన్ని చాటుతున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా సరిహద్దులో ఉన్న వరంగల్ జిల్లా పాలకవర్గం రద్దయినా ఇక్కడి సహకార అధికారులు, పాలకవర్గంలో మార్పు రావడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వరంగల్‌లో ప్రతిపక్షానికి చెందిన పాలకవర్గం ఉండటంతో ప్రభుత్వం రద్దు చేసిందని, ఇక్కడ అధికార పార్టీ వారుండటంతో చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దేవరకొండ బ్యాంకులో రూ.12కోట్లు స్వాహా అయినా, మైనార్టీ గ్రూపుల పేరిట కోటిన్నర రూపాయలు వృథా అయి ఇప్పటి వరకు రివకరీ కాకపోయినా పట్టించుకోకపోవడం అందుకు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

● మరోసారి సమావేశానికి నిర్ణయం

బోనస్ రూపంలో ఒక నెల వేతనం రూ.53లక్షలు ఇవ్వాలని 350 మంది సహకార ఉద్యోగులు కోరగా, దీన్ని పాలకవర్గం తిరస్కరించింది. కొద్ది నెలల క్రితమే డీసీసీబీకి ఆరున్నర కోట్ల లాభాలు రావడంతో నాలుగున్నర కోట్లు ఎరియర్స్ రూపంలో ఇచ్చామని, మళ్లీ బోనస్ అంటే ఇప్పట్లో సాధ్యం కాదని తేల్చి చెప్పింది. ప్రస్తుతం డీసీసీబీ మరో రూ.2కోట్ల లాభాల్లో ఉన్నందున అందులో నుంచి బోనస్ ఇస్తే తప్పేముందని అధికారులు ప్రశ్నిస్తున్నారు. లాభాలు వచ్చినప్పుడల్లా ఉద్యోగులు డిమాండ్ చేసిన మొత్తం ఇస్తూపోతే బ్యాంకు ఏమవుతుందన్న ప్రశ్నను పలువురు లేవనెత్తుతున్నారు. అయితే బ్యాంకు లాభాల్లో ఉన్నందునే విమాన ప్రయాణానికి డైరెక్టర్లు సిద్ధమయ్యారని, గతంలో చైర్మన్‌లు, డైరెక్టర్లు కేరళకు అధ్యయన వెళ్లినా తాము సహకరించామని, ఇప్పుడు ఎయిర్ బస్ ప్రయాణం చేయాలంటే డిమాండ్లకు ఒప్పుకోవాలంటూ ఉద్యోగులు భీష్మించారు. దీంతో పాలకవర్గం సైతం ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఇటు డైరెక్టర్ల ఎయిర్‌బస్ ప్రయాణ కోరిక, అటు ఉద్యోగుల బోనస్ వ్యవహారం పాలకవర్గానికి తలనొప్పి మారింది. ఇదిలా ఉండగా డీసీసీబీలోని కొందరు అధికారుల నిర్ణయాలపై ఆర్బీఐ దృష్టి సారించినట్లు తెలిసింది. నాబార్డుతోపాటు టెస్కాబ్‌కు కూడా సహకార కేంద్ర బ్యాంకు నిర్ణయాలు ఎప్పటికప్పుడు చేరుతున్నాయి. మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారులు పనిచేయడం లేదన్న ఆర్బీఐ గుర్తించినట్టు సమాచారం. మొత్తానికి ఎయిర్ బస్ ప్రయాణంపై ఆశ పెట్టుకున్న డైరెక్టర్లు త్వరలో జరిగే ఎంసీ మీటింగ్‌లో చర్చించాలని నిర్ణయించినట్లు సమాచారం.

● సహకార వ్యవస్థ లేని చోటికి ప్రయాణం!

డీసీసీబీ అధికారులతోపాటు పాలకవర్గ సభ్యులు గతంలో జరిగిన ఎంసీ మీటింగ్‌లో ఎజెండాలో లేకుండానే ఇతర దేశాల ప్రయాణాలకు నిర్ణయించారు. ఎంసీ మీటింగ్ తీర్మానం లేకుండా నిధులు కేటాయించేందుకు అధికారులు సిద్ధం కావడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం 8 మంది డైరెక్టర్లు వారి పాస్ పోర్టులను వీసాల కోసం అధికారులకు ఇచ్చారు. మిగతా వారు పాస్ పోర్టులు సిద్ధం చేసుకుంటున్నారు. పాస్ పోర్టు ఇచ్చిన అనంతరం వీసాలకు దరఖాస్తు చేసి విదేశీ ప్రయాణానికివెళ్లాలని అందరూ నిర్ణయించారు. కొంతమంది డైరెక్టర్లకు సుదూర ప్రాంతమైన దేశాలకు వెళ్లాలన్న ఉత్సాహంలో ఉన్నారు. అయితే వారు వెళ్లాలనుకుంటున్న దేశాల్లో కో-ఆపరేటివ్ వ్యవస్థ లేదని తెలిసింది. ఒకవేళ ఉన్నా పకడ్బందీగా, బలమైన వ్యవస్థ లేని చోటకు ఈ డైరెక్టర్లు వెళ్లి చేసే అధ్యయనం ఏంటో అన్న చర్చ సాగుతోంది. కొన్ని నెలల క్రితం 107 సొసైటీల నుంచి ఒక్కో సొసైటీ ద్వారా రూ.20వేలు డ్రా చేసి కేరళకు వెళ్లి వచ్చిన డైరెక్టర్లు, సొసైటీ చైర్మన్లు ఏం సాధించారన్న ప్రశ్న పలువురు లేవనెత్తుతుండగా, తాజాగా 20 మంది డైరెక్టర్లు విమాన ప్రయాణం చేసి విదేశాలు తిరిగి రావాలన్న ఆలోనకు రావడంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

డ్రిప్‌కు బ్రేకులు

జీఎస్టీ దెబ్బతో నిలిచిన సూక్ష్మసేద్య పథకం
18శాతం పన్నుతో అయోమయం
కంపెనీలతోపాటు రైతులపైనా భారం
లెక్కలు తేలక డ్రిప్ సామగ్రి పంపిణీ నిలిపివేత
ఆందోళనలో రైతులు



(నల్లగొండ)

వస్తు సేవా పన్ను (జీఎస్టీ) వ్యవసాయ రంగంపై ప్రత్యక్షంగా ప్రభావం చూపిస్తోంది. సూక్ష్మసేద్యం పథకం (డ్రిప్)పై జీఎస్టీ ప్రభావంతో డ్రిప్ సామగ్రి పంపిణీ నిలిచింది. జీఎస్టీ అమల్లోకి రావడానికి ముందే ఈ సమస్యను ఊహించిన కంపెనీలు డ్రిప్ సామగ్రి పంపిణీని నిలిపివేశాయి. రాష్ట్ర విభజన అనంతరం అధికారంలోకి వచ్చిన మూడేళ్లకు ప్రభుత్వం సూక్ష్మసేద్యం పథకంపై దృష్టి సారించింది. ఉమ్మడి రాష్ట్రంలో ఈ పథకం 2003 నుంచి అమలులో ఉంది. 2014 తర్వాత ఈ పథకం మూడేళ్లపాటు నిలిచిపోవడంతో కరువు కాటకాల్లో ఉన్న జిల్లా రైతులు ఉన్న కొద్దిపాటి నీటి వనరుల ఆధారంగా పంటలు సాగు చేసుకోలేకపోయారు. చివరికి మూడేళ్ల తర్వాత ప్రభుత్వం రూ.1000కోట్లతో ఈ పథకాన్ని పునరుద్ధరించింది. జిల్లాకు కేవలం రూ.22కోట్లు మాత్రమే మంజూరయ్యాయి. ఈ నిధులతో 2017-18 ఆర్థిక సంవత్సరంలో 3300 హెక్టార్లలో పథకాన్ని అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ప్రక్రియ మందకొడిగా సాగడం, అనేక సాకులు చెబుతూ వచ్చిన దరఖాస్తులను ఉద్యాన శాఖ అధికారులు తిరస్కరించారు. దీంతో రైతులు మళ్లీ మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చింది. 31 మండలాల నుంచి వేలాది దరఖాస్తులు రాగా, అర్హులైన వారిని కూడా సంబంధిత శాఖాధికారులు ఎంపిక చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇంతలో జీఎస్టీ రూపంలో సూక్ష్మసేద్యం పథకానికి అవాంతరం ఏర్పడింది.

● ఉద్యాన శాఖ, కంపెనీల నిర్లక్ష్యంతో...

జీఎస్టీ అమల్లోకి వస్తుందని, వివిధ వ్యాపారాలపై భారం పడుతుందని ప్రచారం జరిగినా అంతకు ముందే మంజూరైన డ్రిప్ సామగ్రిని పంపిణీ చేయకుండా ఉద్యాన శాఖ, కంపెనీలు నిర్లక్ష్యం చేశాయి. ఫలితంగా జిల్లాలో వేలాది మంది రైతులు ఈ ఏడాది సకాలంలో డ్రిప్ పొందలేకపోయారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరు శాతం రాయితీ ఉన్నందున వారిపై ఎలాంటి భారం ఉండకపోవడం ఊరట కలిగించే అంశం. బీసీలకు 90 శాతం రాయితీ, కేటగిరీతో సంబంధం లేకుండా సన్నా, చిన్నకారు రైతులకు 90 శాతం రాయితీ, ఇతర కులాలకు చెందిన రైతులకు 80 శాతం రాయితీతో డ్రిప్ ఇస్తున్నారు. గతంలో డ్రిప్ పొందిన రైతులకు పది సంవత్సరాల వరకు మళ్లీ డ్రిప్ పొందే అవకాశాలు ఉండవు. కానీ, ప్రస్తుతం ఐదు సంవత్సరాలకే తిరిగి డ్రిప్ ఇస్తున్నారు. కాగా, అధికారులు, కంపెనీల నిర్లక్ష్యం కారణంగా ఈ ఏడాది రైతులు సకాలంలో డ్రిప్ పొందలేకపోయారు. జీఎస్టీపై స్పష్టత వచ్చి డ్రిప్ పరికరాలు ఎప్పుడు వస్తాయో వేచి చూడాల్సిందే.

● 18 శాతం పన్నుతో రైతులపై ప్రభావం

నూతన వస్తు సేవా పన్ను డ్రిప్ కంపెనీలపై వేసినట్లు కనిపిస్తున్నా అది ప్రత్యక్షంగా, పరోక్షంగా రైతులపైనే పడనుంది. 18 శాతం పన్ను కట్టేందుకు కంపెనీలు సిద్ధంగా లేవు. జిల్లాలో పండ్ల తోటలు, పత్తి, కూరగాయలు సాగు చేసే రైతులకు డ్రిప్ పంపిణీ చేస్తున్న కంపెనీలు గతంలో వ్యాట్ ఆధారిత పన్ను చెల్లించేవి. రెండు శాతం పన్నుతో వ్యాపారాన్ని సాగించిన 13 కంపెనీలు కోట్లాది రూపాయలు ఆర్జించాయి. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీతో పన్ను శాతం పెంచడంతో అవి ప్రస్తుతం మిన్నకుండిపోయాయి. కనీసం సదరు కంపెనీలు ఇప్పటి వరకు ఆయా శాఖల కమిషనర్లతో గానీ, డైరెక్టర్లతో గానీ సంప్రదింపులు చేసిన దాఖలాలు లేవు. కేంద్ర ప్రభుత్వమే దిగిరావాలన్న విధంగా కంపెనీలు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేగాక జీఎస్టీపై లెక్కలు తేలకపోవడంతో కంపెనీలు డ్రిప్ సామగ్రి పంపిణీ చేసేందుకు ముందుకు రావడం లేదు. 2017-18లో 3300 హెక్టార్లకు డ్రిప్ సామగ్రి పంపిణీ చేయాల్సి ఉండగా, జీఎస్టీ అమల్లోకి రాకముందు 210 హెక్టార్లకు పంపిణీ జరిగింది. అధికారుల పర్యవేక్షణ లోపం, ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులకు మోక్షం కలిగించకపోవడంతో జీఎస్టీకి ముందే వచ్చిన దరఖాస్తుదారులకు డ్రిప్ పంపిణీ జరగలేదన్న విమర్శలు ఉన్నాయి. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు లేకపోవడంతో ప్రస్తుతం చెరువులు, కుంటలు వెలవెలబోయి భూగర్భ జలాలు అడుగంటాయి. ఉన్న కొద్దిపాటి నీటి వనరుల ఆధారంగా పత్తి, పండ్ల తోటలు, కూరగాయలు సాగు చేయాలనుకున్న రైతులకు జీఎస్టీ దెబ్బ పడింది. కంపెనీలు జీఎస్టీ పన్ను చెల్లించేందుకు ముందుకు వచ్చినా ఆ తర్వాత భారం రైతులపైనే పడే అవకాశాలు ఉన్నాయి. రైతులు వాటా ధనంగా అధికంగా డీడీలు కట్టాల్సి ఉంటుంది. మొత్తానికి జీఎస్టీ ప్రభావం ప్రత్యక్షంగా, పరోక్షంగా రైతులపై పడినట్టయింది.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.30 (అడుగులు)
(115.78 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 600 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 835 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 835 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 780.50 అడుగులు

● మూసీ సమాచారం



నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 638.50 అడుగులు
ఇన్‌ఫ్లో : 405 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.71 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

మల్కాపురం టెక్స్‌టైల్ పార్కుకు మహర్దశ

ప్రభుత్వ ప్రకటనతో పారిశ్రామిక వేత్తల్లో చిగురిస్తున్న ఆశలు

చౌటుప్పల్ రూరల్ : దండు మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కుకు మహర్దశ పట్టనుంది. టెక్స్‌టైల్ రంగానికి ప్రభుత్వం భారీగా రాయితీలు ప్రకటించడంతో ఆ రంగ పారిశ్రామిక వేత్తల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత కొంత కాలంగా ప్రభుత్వ ప్రోత్సాహం కరువవడంతో టెక్స్‌టైల్ రంగం దివాళా తీసింది. దండు మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కులో అనేక యూనిట్లు మూతపడ్డాయి. ప్రభుత్వ ఆదరణ లేక యూనిట్లు నెలకొల్పడానికి ఎవరూ ముందుకు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం టెక్స్‌టైల్ రంగానికి భారీగా రాయితీలు, సబ్సిడీలు ప్రకటించడంతో అనేక టెక్స్‌టైల్ పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉంది. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం ఐదేళ్లపాటు ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఏడేళ్ల పాటు జీఎస్టీ నుంచి మినహాయింపు, విద్యుత్ టారిఫ్‌లో సబ్సిడీతో పాటు భారీ ప్రాజెక్టులకు విద్యుత్ టారీఫ్‌లో యూనిట్‌కు రూ.2లు రాయితీ ప్రకటించింది. పెట్టుబడి సబ్సిడీతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు భూమి ఖర్చులోనూ భారీగా రాయితీలను ఇచ్చింది. దీంతో కొత్త పరిశ్రమలతోపాటు పాత పరిశ్రమలను ఆధునికీకరించడానికి ప్రోత్సాహం అందించినట్లయింది. స్టాంప్ డ్యూటీ వంద శాతం మినహాయింపు, రవాణాలోనూ సబ్సిడీ ఇవ్వనుంది. ప్రస్తుతం ఉన్న పరిశ్రమలకు నీరు, విద్యుత్‌పై 50శాతం, గరిష్టంగా రూ.50వేలకు రాయితీ మూడేళ్ల పాటు వర్తింపజేస్తుంది. ప్రస్తుతం ఉన్న పరిశ్రమల్లో కొత్త టెక్నాలజీని అమర్చేందుకు పెట్టుబడిలో 50శాతం సహాయం లేదా గరిష్టంగా రూ.10 లక్షలు ఇవ్వనుంది. డిజైన్ల తయారీ, మార్పుల కోసం వార్షిక వ్యయంలో 20శాతం లేదా గరిష్టంగా రూ.2లక్షల వరకు అందజేయనుంది. ఇలా అనేక రాయితీలు ప్రకటించడంతో టెక్స్‌టైల్ రంగం అభివృద్ధి చెందే అవకాశం ఉందని పారిశ్రామికవేత్తలు భావిస్తున్నారు. టెక్స్‌టైల్ పరిశ్రమల ఏర్పాటుతో ఈ ప్రాంతంలోని చేనేత కార్మికులకు, యువతకు భారాగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ప్రభుత్వ ప్రకటనపై ప్రజలు, చేనేత కార్మికులు, పారిశ్రామికవేత్తలు, నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


మల్కాపురంలోని టెక్స్‌టైల్ పార్కులో మూతపడ్డ యూనిట్

టెక్స్‌టైల్ పార్కు గురించి..

చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం శివారులో 2002 లో అప్పటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రూ.3 కోట్లతో 50 ఎకరాల్లో పార్కు నిర్మాణం చేపట్టింది. టెక్స్‌టైల్ పార్కులో 110 యూనిట్లను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కేటాయించారు. ఆరు నెలల్లో యూనిట్ల నిర్మాణం చేపట్టాలన్నది నిబంధన. కానీ పార్కులో సరైన వసతులు, ప్రభుత్వ ప్రోత్సాహం లేకపోవడంతో యజమానులు నిర్మాణాలు చేపట్టలేదు. కొన్నేళ్లుగా యూనిట్ల నిర్మాణం చేపట్టకపోవడంతో పార్కు నిరుపయోగంగా మారింది. కొంత మంది యూనిట్లు నిర్మాణం చేపట్టినా కనీస సౌకర్యాలు లేకపోవడంతో అర్థాంతరంగా మూసి వేశారు. మౌలిక వసతుల కోసం అప్పటి ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం రూ.5కోట్లు కేటాయించింది. ఆ నిధులతో పార్కులో బీటీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ, మంచినీటి వసతి, వీధి లైట్ల సౌకర్యం కల్పించారు. అయినా యూనిట్ల నిర్మాణం జరగడం లేదు. పార్కులో 110 యూనిట్లకు ప్రస్తుతం 35 యూనిట్ల నిర్మాణం జరగగా కేవలం 20 యూనిట్లు మాత్రమే నడిచాయి. పారిశ్రామిక రంగానికి సరైన ప్రోత్సాహం లేకపోవడంతో అవి కూడా మూతపడ్డాయి. ప్రస్తుతం నాలుగు యూనిట్లు మాత్రమే నడుస్తున్నాయి. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన రాయితీలతో మళ్లీ టెక్స్‌టైల్ పార్కు యూనిట్ యజమానుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. పాత, కొత్త యూనిట్లకు రాయితీలు వర్తింపజేస్తామని ప్రకటించడంతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌కు సమీపంలో, జాతీయ రహదారిపై ఉండడంతో పార్కులో యూనిట్లు పెద్ద ఎత్తున నెలకొల్పే అవకాశం ఉంది.

ప్రభుత్వ ప్రకటనతో తరలిరానున్న పరిశ్రమలు



టెక్స్‌టైల్ రంగానికి ప్రభుత్వం భారీగా రాయితీలు, ప్రోత్సాహకాలు ప్రకటించడంతో పార్కుకు పరిశ్రమలు తరలిరానున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రోత్సాహం లేక అనేక పరిశ్రమలు మూతబడ్డాయి. మంత్రి కేటీఆర్ చేనేతకు చేయూతనివ్వాలనే ఉద్దేశంతో టెక్స్‌టైల్ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీలు, రాయితీలతో పారిశ్రామికవేత్తలు ఉత్సాహంగా ఉన్నారు. టెక్స్‌టైల్ రంగ పరిశ్రమల ఏర్పాటు ద్వారా చేనేత కార్మికులు, యువత, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

- పెద్దిటి బుచ్చిరెడ్డి, జడ్పీటీసీ

జోరుగా దొంగ నోట్ల దందా..

- **అసలు నోట్లను పోలిన నకిలీ జిరాక్స్ నోట్లు..**
- **పెట్రోల్ బంక్‌లు.. మద్యం దుకాణాలే టార్గెట్..**
- **మోసపోతున్న వీధి వ్యాపారులు.. సామాన్యులు**

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

నల్ల ధనం.. దొంగ నోట్ల చలామణి అరికట్టడానికి రిజర్వు బ్యాంకు పెద్దనోట్లను రద్దుచేసి.. కొత్తగా రూ.2వేలు, రూ.500 నోట్లను ముద్రించినప్పటికీ.. దొంగ నోట్ల చలామణి మాత్రం ఆగలేదు.. అసలు నోట్లను తలపించేలా కలర్ జిరాక్స్ నోట్లను అంటగడుతూ మోసాలకు పాల్పడుతున్నారు. పెద్ద పెద్ద దుకాణాలు, వ్యాపారులు వీటిని గుర్తించి తిప్పిపంపిస్తున్నప్పటికీ.. కొత్త నోట్లపై సరైన అవగాహన లేని వీధి వ్యాపారులు, సామాన్యులు ఈ నకిలీ నోట్ల బారినపడి మోసపోతున్న సంఘటనలు పెద్దఎత్తున వెలుగుచూస్తున్నాయి.

గిరాకీ ఎక్కువగా ఉండే దుకాణాలే టార్గెట్

గిరాకీ ఎక్కువగా ఉండే దుకాణాలు, వ్యాపార సంస్థలల్లో ఈ నకిలీ నోట్ల చలామణికి ప్రయత్నిస్తున్నట్టుగా తెలుస్తోంది. పెట్రోల్ బంక్‌లు, మద్యం దుకాణాలను మార్పిడిరాయుళ్లు టార్గెట్ చేస్తున్నారు. ఈ నకిలీ నోటును జిరాక్స్ నోటు అయినప్పటికీ.. పూర్తిగా అసలు నోటు మాదిరిగా ఉండటంతో ఎటువంటి అనుమానం రావడం లేదు. తీరా ఈ నోటను బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి వెళ్లినపుడు.. అక్కడి సిబ్బంది గుర్తించినపుడే మోసపోయామని తెలుసుకుంటున్నారు. దీంతో నకిలీ నోటుతో ఎందుకు గొడవ అని అక్కడే చింపివేస్తున్నట్టుగా తెలుస్తోంది. ఇటీవల పట్టణంలోని బ్యాంకుల్లో నకిలీ జిరాక్స్ నోట్ల తాకిడి ఎక్కువగా వస్తుండటంతో బ్యాంక్ సిబ్బంది కూడా కొత్త నోట్లను జాగ్రత్తగా పరీక్షించిన తర్వాతనే డిపాజిట్ చేసుకుంటున్నారు. దుకాణాల్లో



అసలు నోటుమాదిరిగానే ఉన్న జిరాక్స్ నకిలీ నోటు

కౌంటర్‌పై ఉన్నవాళ్లు.. జాగ్రత్తగా గమనించి.. ప్రశ్నిస్తే అక్కడి నుంచి జారుకుంటున్నారని ఓ మద్యం దుకాణం యజమాని తెలిపారు. భువనగిరి పట్టణంలోని మద్యం దుకాణానికి వారం రోజుల క్రితం ఒక వ్యక్తి రూ.2వేల కలర్ జిరాక్స్ నోటుతో మద్యం బాటిల్ ఖరీదు చేయడానికి వచ్చాడు. అయితే.. కౌంటర్‌పై గుమస్తా గుర్తించి ప్రశ్నించగా.. తమకు హైదరాబాద్‌లో పనిచేసే చోట జీతం కింద ఇచ్చాడని చెప్పి.. అక్కడి నుంచి జారుకున్నాడు.

మోసపోతున్న వీధి వ్యాపారులు.. సామాన్యులు..

పాతనోట్ల రద్దు తర్వాత రిజర్వు బ్యాంకు కొత్తగా ముద్రించిన నోట్ల పట్ల ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలతో పాటు వీధి వ్యాపారులు, సామన్య ప్రజలకు సరైన అవగాహన రాలేదు.. కొత్తగా వచ్చిన నోట్లపై సెక్యూరిటీ త్రెడ్స్‌ను గుర్తించలేకపోతున్నారు. దీంతో నకిలీనోట్ల చలామణి రాయుళ్లకు నోట్టమార్పిడి సులభంగా మారింది. దీంతో వీరు జనసమర్థం గల దుకాణాలతో పాటు సామాన్య వీధి వ్యాపారులను టార్గెట్ చేస్తున్నారు. ఈ నకిలీ నోట్లను కూడా నాణ్యమైన ఆధునిక కలర్ జిరాక్స్ మిషన్లను ఉపయోగించి.. అచ్చం అసలు నోట్ల మాదిరే ముద్రిస్తున్నారు. సిల్వర్ వాటర్ మార్క్ కూడా కలర్ జిరాక్స్‌లో వస్తుండటంతో చాలా నిశితంగా పరిశీలిస్తే తప్ప జిరాక్స్ నోటుగా గుర్తించలేకపోతున్నారు. దీంతో వీధి వ్యాపారుల వద్ద రూ. 300-400 విలువగల వస్తువులు కొనుగోలు చేసి.. నోట్లను మార్పిడి చేస్తున్నారు. భువనగిరి మండలం చీమల కొండూరులో కల్లుగీత కార్మికుడి వద్దకు వచ్చి.. ఒకడు రూ.400 కల్లును తాగాడు. అతడికి రూ.2వేల నోటు ఇవ్వడంతో.. రూ.1600 వాపసు చేశాడు. తీరా ఆ నోటును చిట్టీ కట్టడానికి వెళ్లగా చిట్టీ ఏజంటు గుర్తించడంతో మోసపోయానని తెలిసి లబోదిబో అంటున్నాడు. ఈ విధంగా చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకుంటూ.. దొంగనోట్ల బారిన పడిన వారు భువనగిరి పట్టణంలో చాలా మంది ఉన్నారని తెలుస్తోంది. అయితే మరి కొంత మంది వ్యాపారులు తాము తీసుకున్నది నకిలీ నోటు అని గుర్తించినప్పటికీ.. దానిని బయటపెడితే నష్టపోతామని తెలిసి.. గుట్టుచప్పుడు కాకుండా.. యధావిధిగా ప్రైవేట్‌గా చలమణి చేస్తున్నారు. బ్యాంకుల లావాదేవీల కంటే.. నగదు లావాదేవీలు జరిపే వ్యాపారులు, కొనుగోలుదారులు, అమ్మకందారులు తమ వద్దకు వచ్చిన జిరాక్స్ నకిలీ నోట్లను మంచినోట్ల మధ్యన పెట్టి తాము నష్టపోకుండా జాగ్రత్త పడుతున్నారు.

నకిలీ నోట్ల ముఠా పనేనని అనుమానాలు?!

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గడిచిన నెలరోజులుగా ఈ నకిలీ నోట్ల వ్యవహారం ఎక్కువగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. పట్టణంలోని బ్యాంకులు, చిట్ ఫండ్స్, మద్యం దుకాణాలు, మెడికల్ షాపుల్లో ఇటీవల కాలంలో నకిలీ నోట్లు ఎక్కువగా వెలుగుచూస్తున్నాయని అంటున్నారు. కలర్ జిరాక్స్ నకిలీ నోట్ల చలామణిని చేయడానికి ఒక ముఠానే ఈ ప్రాంతంలో రంగంలోకి దిగినట్టుగా భావిస్తున్నారు. ఈ నకిలీ నోట్లను చలామణి చేసే ముఠాపై పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేసి ఆట కట్టించాలని కోరుకుంటున్నారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 4, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.




వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రజాభిప్రాయ సేకరణకు రైతులు తరలి రావాలి

వలిగొండ: మండలంలోని రాయగిరిలోని ఫంక్షన్ హాల్‌లో బస్వాపురం రిజర్వాయర్‌పై నేడు ప్రభుత్వం నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు రైతులు అధిక సంఖ్యలో తరలి రావాలని టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బద్దం భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధనలో భాగంగా ప్రభుత్వం బీడు భూముల సాగుకు అనువైనట్లు ఆయకట్టలు నిర్మించుటకు సిద్ధపడగా ప్రతిపక్షాలు అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. రైతులు అధిక సంఖ్యలో తరలి వచ్చి బస్వాపురం రిజర్వాయర్‌పై తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు.

కెమికల్ పరిశ్రమలను మూసివేయించాలి



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్థులు

చౌటుప్పల్ టౌన్: మండలంలోని అస్సోనిగూడెం గ్రామ సమీపంలోని రెండు కెమికల్ పరిశ్రమలను మూసి వేయించాలని కోరుతూ సోమవారం ఆర్డీవో ఎస్.సూరజ్ కుమార్‌కు, తహసీల్దార్ షేక్ అహ్మద్‌కు గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని, జల, వాయు కాలుష్యం పెరిగిపోయిందని వారు వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో నీల శేఖర్, బాలరాజు, రవి, కంచర్ల మల్లేష్, లింగస్వామి, రమేష్, శివ, భిక్షపతి తదితరులు ఉన్నారు.

ఓబీసీ మండల శాఖ అధ్యక్షుడిగా యాదయ్య



యాదయ్య

సంస్థాన్‌నారాయణపురం: సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో సోమవారం బీజేపీ ఓబీసీ మండల శాఖ కమిటీని ఎన్నుకున్నారు. ఓబీసీ మండల మోర్చా అధ్యక్షుడిగా సుర్వి యాదయ్య గౌడ్, ఉపాధ్యక్షుడిగా బండా వెంకన్న, అచ్చిని ప్రవీణ్, గంగదేవి మారయ్య, ప్రధాన కార్యదర్శులుగా నేర్లకంటి నాగరాజు, కార్యదర్శులుగా గుర్రం భాస్కర్, నకిరేకంటి సుధాకర్, రామోజు యాదగిరి చారి, కోశాధికారిగా సూరేపల్లి జవహార్, కార్యవర్గ సభ్యులుగా జక్కర్తి కిరణ్, బండమీది అశోక్, కట్కూరి నర్సింహ ఎన్నికయ్యారు.

బీజేపీ చేనేత సెల్ కో-కన్వీనర్ల నియామకం

సంస్థాన్‌నారాయణపురం: భారతీయ జనతా పార్టీ చేనేత సెల్‌కు ఐదుగురిని జిల్లా కో-కన్వీనర్లుగా నియమిస్తూ జిల్లా కన్వీనర్ వంగరి రఘు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. చేనేత సెల్ జిల్లా కో-కన్వీనర్‌గా గోశిక పురుషోత్తం, వలిగొండకు చెందిన వనం చంద్రమౌళి, రాజపేటకు చెందిన బింగి శ్రీనివాసులు, రామన్నపేటకు చెందిన బేతు శ్రీనివాసులు, పోచంపల్లికి చెందిన మోసునూరి యాదగిరి నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో చేనేత సెల్‌ను బలోపేతం చేసేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు.

రోజుకు12 గంటల విద్యుత్ సరఫరా చేయాలి

రామన్నపేట: వ్యవసాయానికి ఉదయం, రాత్రి 6 గంటల చొప్పున మొత్తం 12 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన రైతులు సోమవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ 24 గంటల విద్యుత్‌తో వ్యవసాయ బావుల్లో నీరు లేక మోటార్లు, స్టార్టర్లు కాలి పోతున్నాయని, దీంతో వేలాది రూపాయలు నష్టం వాటిల్లుతోందని ఆరోపించారు. గ్రామాల్లో బోరుబావుల్లో నీరు అడుగంటి పోవడంతో నీటి సమస్య ఏర్పడిందని తెలిపారు. అందుకు 6గంటల చొప్పున విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్‌శాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో జనంపల్లి గ్రామసర్పంచ్ మల్లేశం, బండా ఉపేందర్ రెడ్డి, వెంకటయ్య, రాములు, లింగయ్య, రవీందర్‌రెడ్డి, నర్సింహ, పబ్బు వెంకన్న, నక్క సత్తయ్య, గట్టు మల్లయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి యువత పోరాడాలి

రామన్నపేట: స్థానిక సమస్యల పరిష్కారానికి యువత ముందుండి పోరాడాలని సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నర్సింహ అన్నారు. సోమవారం రామన్నపేటలో జరిగిన ఏఐవైఎఫ్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రామన్నపేట రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారి గుంతల మయంగా ఉన్నా పాలకులు ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని, సీసీ రోడ్లు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో ఎర్ర శేఖర్, ఎర్ర రమేష్, గంగాపురం నవీన్, లగ్గోని అంజన్‌కుమార్, గంగాపురం ప్రవీణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వం

● బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మంత్రి శ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి: ఎన్నికల హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మంత్రి శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ నియోజకవర్గం కన్వీనర్ ఎన్నం శివకుమార్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి శక్తి కేంద్రాల ఇన్‌చార్జిల సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 2019 ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను బూత్‌స్థాయికి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన ఉండి బీజేపీ పోరాడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామస్థాయిలో ప్రతీ ఒక్కరికీ తెలిసే విధంగా కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. నరేంద్రమోదీ, అమిత్‌షా సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ సమ్మేళనంలో యాదాద్రిభువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, జిల్లా ఇన్‌చార్జి నరేందర్‌రావు, ఆలిండియా హ్యాండ్లూమ్‌బోర్డు డైరెక్టర్, రాష్ట్ర బీజేపీ నాయకుడు కర్నాటి ధనుంజయ, జిల్లా నాయకులు పోతంశెట్టి రవీందర్, వేముల అశోక్, పాశం భాస్కర్, నర్ల నర్సింగ్‌రావు, పడమటి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకట్‌రెడ్డి, స్థానిక నాయకులు చింతల రామకృష్ణ, ఎన్నం శివకుమార్, రంగారెడ్డి, తండ రమేష్ గౌడ్, సంగీతారెడ్డి, రావుల సత్తయ్య, నోముల గణేష్, లాలయ్య, కృష్ణ, బొడ్డు జనార్ధన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

విద్యార్థులకు తప్పనిసరిగా ఎంఆర్ టీకాలు వేయించాలి

భూదాన్‌పోచంపల్లి: విద్యార్థులకు తప్పనిసరిగా మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించాలని చౌటుప్పల్ రెవెన్యూ డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఎ.జయలక్ష్మి సూచించారు. మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు సోమవారం టీకాలు వేయించారు. కార్యక్రమంలో పద్మ, శ్యామల, లక్ష్మన్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్: మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 5 నుంచి పదోతరగతి విద్యార్థినులకు మీజిల్స్, రూబెల్లా టీకాలను వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొంగు లావణ్య, ప్రిన్సిపాల్ సీ.రాధారాణి, వైద్యాధికారి డాక్టర్ స్వామి, చంద్రశేఖర్, అశోక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండల పరిధిలోని లక్కారం మోడల్ స్కూల్ విద్యార్థులకు సోమవారం టీకాలు వేశారు. కార్యక్రమంలో అశోక్, సత్యనారాయణ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో టీకాలు వేస్తున్న వైద్యాధికారి

గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి: ఎస్ఐ



పెద్ద చెరువును పరిశీలిస్తున్న అధికారులు

భూదాన్‌పోచంపల్లి : గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, భూదాన్ పోచంపల్లి ఎస్ఐ రాఘవేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పెద్ద చెరువును, నిమజనోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో జరిగిన గణేష్ ఉత్సవ కమిటీ నాయకులతో ఆయన మాట్లాడుతూ అధికారుల సూచనలు పాటించాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.అశోక్‌రెడ్డి, గిర్దావర్ రాజేంద్రప్రసాద్, లింగయ్య, సర్వేయర్ శ్రీనివాస్‌రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో ముందుండాలి: వాసవీ క్లబ్ డిప్యూటీ గవర్నర్

భూదాన్‌పోచంపల్లి : ప్రజా సేవలో ముందుండాలని వాసవీ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ మర్యాల చంద్రమౌళిగుప్త పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భూదాన్‌పోచంపల్లి మండల వాసవీ క్లబ్ అధ్యక్షుడిగా రంగ మధుగుప్త, ప్రధానకార్యదర్శిగా పందిరి శ్రీకాంత్‌గుప్త, కోశాధికారిగా చిట్టిమల్ల లక్ష్మణ్‌గుప్తను ఎన్నుకున్నారు. అనంతరం మర్యాల చంద్రమౌళిగుప్త మాట్లాడుతూ సేవారంగంలో ముం దుకు రావాల్సిందిగా పిలుపునిచ్చారు. వాసవీ క్లబ్ సభ్యత్వా లు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉప్పు ప్రసాద్‌గుప్త, రేపాక జగన్‌గుప్త, చిట్టిమల్ల బస్వలింగంగుప్త, సోమవరపు లక్ష్మీనారాయణగుప్త, దొడ్డ ఆంజనేయులుగుప్త, బచ్చు రాములుగుప్త, కొత్తపల్లి లక్ష్మయ్యగుప్త, రంగ రాజేశ్వర్ గుప్త, పబ్బ నర్సింహగుప్త, పెండ్యాల కృష్ణగుప్త, చిట్టిమల్ల చిరంజీవి, పద్మ నర్సింహ, రేగొండ రమేష్, సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న చంద్రమౌళిగుప్త

శివాలయంలో పూజలు

సంస్థాన్‌నారాయణపురం: శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని రాచకొండ గుట్టలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రాచప్ప సమితి ఆధ్వర్యంలో కర్నె జంగప్ప, శివలీల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కర్నె జగదీశ్, పరిమిత, సందీప్, సాయి కుమార్, వెంకటేశం, దశరథ, చంద్రయ్య, కడారి అంజిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయంతోనే బంగారు తెలంగాణ: టీ మాస్



సమావేశంలో మాట్లాడుతున్న ఆశయ్య

చౌటుప్పల్ టౌన్: సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధితోనే బంగారు తెలంగాణ కల సాకారమవుతుందని, టీ-మాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణంతోనే అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజనులు, మైనార్టీలకు రిజర్వేషన్‌లు కల్పించాలని, ఎన్నికల్లో కేసీఆర్ చేసిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ సంఘాల ప్రతినిధులు ఆనగంటి వెంకటేశం రొడ్డ అంజయ్య, కీసరి అరుణ, బత్తులశంకర్, బత్తుల శ్రీహరి, పల్లె మధు కృష్ణ, బత్తుల లక్ష్మయ్య, సైదులు, ఎ.నందీశ్వర్, చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, దాసరి అంజయ్య, కొండ శ్రీశైలం, మదార్, సతీష్, శ్రీకాంత్, ఆకుల ధర్మయ్య తది తరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట మండలాల వినియోగదారులు ఈనెల 17 నుంచి 18వరకు బుకింగ్ చేసుకున్న వారికి శనివారం గ్యాస్ సరఫరా చేయబడును.

సినిమాలు

చౌటుప్పల్

అంజిరెడ్డి - జయ జానకి నాయక
శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి

భూదాన్‌పోచంపల్లి

సాయిరాం : పటేల్ సార్

సిద్ధమైన గణనాథులు



వినాయకచవితి వచ్చిందంటే పట్టణాలు, పల్లెల్లో సందడే సందడి.. నవరాత్రులు ప్రతి పల్లె, పట్టణంలో ఆధ్యాత్మిక భావన కనిపిస్తుంది. ఈ నవరాత్రులు పూజలు అందుకునే లంబోదరుడను తయారుచేయాలంటే ఎంతో శ్రమతో కూడుకున్న పని. విగ్రహాల తయారీకి ఎంతో ప్రతిభ అవసరం పట్టణాల్లోనే కాకుండా వివిధ పల్లెల్లో వినాయక విగ్రహాలు తయారు చేసే కళాకారుల నైపుణ్యం చూపాలి. 'ప్లాస్టర్ ఆఫ్ పారిస్'తో తయారు చేసిన విగ్రహాలతో పర్యావరణానికి కాలుష్య నష్టం కారణంగా చాలామంది వినాయక విగ్రహాల తయారీ దారులు ఈ ఏడాది మట్టి గణపతులు, ప్రకృతి సిద్ధ రంగుల వినియోగంపై దృష్టి సారించారు. లంబోదరుడి అమ్మకాలు ఈ ఏడాది అంతగా లేవని తయారీదారులు చెబుతున్నారు. అయితే ఈ శుక్రవారం నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతుండటంతో పలుచోట్ల విగ్రహాల అమ్మకాల సందడి కనిపిస్తోంది. ఉమ్మడి జిల్లాలో యువ కళాకారులు తయారీలో వినూత్న రీతిని ప్రదర్శిస్తున్నారు. ఆ విశేషాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

● మిర్యాలగూడ టౌన్/భూదాన్‌పోచంపల్లి/రాజాపేట

- **గణేష్ విగ్రహ తయారీలో మిర్యాలగూడ ప్రసిద్ధి**
- **వేల సంఖ్యలో విక్రయాలు**
- **రూ.10 కోట్ల విలువైన అనుబంధ వ్యాపారాలు**
- **పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా జూలూరుకు చెందిన గోవర్ధన్ కృషి**


మిర్యాలగూడ పట్టణంలో వినాయక విగ్రహ తయారీ ఒక పరిశ్రమగా మారింది. ఇక్కడ ప్రతి సీజన్‌లో వినాయక విగ్రహాలను అధికసంఖ్యలో తయారు చేసి ఉమ్మడి జిల్లాతో పాటు ఆంధ్ర ప్రదేశ్‌లోని గుంటూరు, ప్రకాశం జిల్లాలకు సరఫరా చేస్తారు. మూడు దశాబ్దాలుగా మిర్యాలగూడలో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు. పట్టణ పరిధిలో 108 పైగా తయారీ కేంద్రాలుండగా, సుమారు మూడువేల విగ్రహాలను వివిధ సైజుల్లో తయారు చేస్తారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలకై 8నుంచి 10అడుగుల వరకు తయారు చేసే వీలుండడంతోపాటు ఉత్సవ నిర్వాహకుల నుంచి అధిక డిమాండ్ వస్తుండడంతో వాటి తయారీ పెరిగింది. విగ్రహాల ఫినిషింగ్‌కోసం డల్ల మట్టిని వాడుతున్నారు. వినాయక విగ్రహ తయారీలో జిప్సమ్ వాడకం వల్ల అవి మట్టివిగ్రహాలంత త్వరగా నీటిలో కరగకపోయినప్పటికీ కొద్దిగా ఆలస్యమైనా ఈ విగ్రహాలు నీటిలో కలిసిపోతాయని కేంద్రాల నిర్వాహకులు పేర్కొంటున్నారు.

ఉపాధి అవకాశాలు

వినాయక చవితి సందర్భంగా విగ్రహ తయారీతో పాటు అనుబంధ వ్యాపారాలు జోరుగానే జరుగుతాయి. విగ్రహ తయారీలో ప్రధానంగా వినియోగించే రంగులు, కొబ్బరిపీచు, ఇనుప స్టాండ్లు, వెదురు బొంగులను వ్యాపారస్తులు స్థానికంగా కొనుగోలు చేస్తుంటారు. కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ, బెల్లం, వడపప్పు, భాజా భజంత్రీలు, జెండాలు, కర్రలు, పత్రి, టెంట్ సామాగ్రి, అన్నదానాలు, లడ్డూ వేలంపాట, నిమజ్జన అలంకరణ తదితరాలకు వినియోగించే వస్తువుల విక్రయాలతో పట్టణంలో దాదాపు రెండు నెలల పాటు అనుబంధ వ్యాపారం పెద్ద ఎత్తున జరుగుతుంది. ఈ సీజన్‌లో జరిగే వ్యాపారం సుమారు రూ.10 కోట్లు ఉంటుందంటే అశ్చర్యపోనక్కరలేదు.

వృత్తి చేనేత.. ప్రవృత్తి విగ్రహాల తయారీ

చేనేత పవర్‌లూమ్ వృత్తులు రోజురోజుకూ ఆదరణ తగ్గుతుండడంతో ఇతర వృత్తుల్లోకి మారుతున్నారు. వృత్తి చేనేత అయినా శిల్పకళతో విగ్రహాలను తయారు చేస్తూ.. ఉపాధి పొందుతున్న శ్రీను యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలం రఘునాథపూర్ గ్రామానికి చెందిన వెంకట రామనర్సయ్య సరోజ దంపతుల కుమారుడు శ్రీను, తన 15వ ఏట తల్లిదండ్రులు చనిపోవడంతో చేనేత పవర్ లూమ్ వృత్తిని చేపట్టి జీవనోపాధి పొందుతున్నాడు. కానీ, చేనేత ఆదరణ తగ్గడంతో ఇతర వృత్తుల్లోకి మారుతున్నారు. దీంతో జగిత్యాల జిల్లాలోని కోరుట్ల శిల్పకళా పరిశ్రమల్లో విగ్రహ తయారీ నేర్చుకున్నాడు. రోజుకు రూ.70వేతనంతో రెండేళ్ల పాటు నేర్చుకుని విగ్రహ తయారీ పరిశ్రమలో పని చేసి.. నాలుగేళ్ల క్రితం స్వగ్రామం రఘునాథపూర్‌లోనే ప్రకృతి సిద్ధమైన రంగులతో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాడు. నాలుగు ఫీట్ల నుంచి మొదలుకుని 20ఫీట్ల వరకు విగ్రహాలను తయారు చేస్తున్నాడు. ఉపాధి కోసం యువకులు నానా తంటాలు పడుతుండగా స్వయం ఉపాధితో జీవనం సాగిస్తున్న శ్రీను అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.



మిర్యాలగూడ కేంద్రంగా...

మిర్యాలగూడ కేంద్రంగా తయారవుతున్న వినాయక విగ్రహాల్లో పెద్ద విగ్రహాలకు డిమాండ్ ఎక్కువ. ఉమ్మడి జిల్లాతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని దర్శి, పిడుగురాళ్ల, కారంపూడి, సాగర్, మాచర్ల, దుర్గి, నర్సరావుపేట తదితర పట్టణాల నుంచి భక్తులు ఇక్కడకు వచ్చి విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. వినాయక మంటపాల నిర్వాహకులు కొద్దినెలల ముందుగానే ఆర్డరు ఇచ్చి తమకు నచ్చిన విధంగా వినాయక విగ్రహాలను తయారు చేయాలని ఆర్డర్లు ఇస్తున్నారు. ఇందులో ప్రధానంగా పార్వతీతనయ, కాణిపాకం, గజేంద్ర, శివబాలుడు, చిన్నికృష్ణుడు, పార్వతీశంకరుల, పడవ గణపతి, పూల చక్రం, హనుమంతునితో, రెండు శంఖులు, ఉయ్యాల గణపతి, సాయి గణపతి, ఇలా వందల సంఖ్యలో కోరిన రీతిలో విగ్రహాలు తయారవుతుంటాయి. ఒక్కో విగ్రహాన్ని బట్టి ఒక్కో ధర నిర్ణయిస్తారు. ఒక్క అడుగు సైజుతో మొదలుకొని 13అడుగుల ఎత్తు వరకు ఇక్కడి కేంద్రాల్లో వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. పట్టణంలో తయారు చేసిన విగ్రహాల ధరలు సుమారుగా రూ.5వేల నుంచి రూ.40వేల వరకు ఉన్నాయి.

'మట్టి గణపతి.. మన దళపతి'

యాదాద్రి-భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన శాలివాహన (కుమ్మరి)గోవర్ధన్ డిగ్రీ వరకు చదువుకున్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఉపాధి కోసం కులవృత్తినే నమ్ముకున్నాడు. కానీ, సంప్రదాయ వస్తువుల తయారీతో పూటగడవకపోవడంతో అన్వేషణ మొదలుపెట్టాడు. వివిధ ప్రాంతాల్లో పర్యటించి.. మట్టితో తయారు చేసిన గృహ అలంకరణ వస్తువులు, విగ్రహాలను పరిశీలించాడు. వీటికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో వీటి తయారీపై దృష్టిసారించి విజయం సాధించాడు. బొమ్మలు, అలంకరణ పాత్రలు, జామర్, రాజకీయ నాయకుల విగ్రహాలు, పులి, జింక, బాతు, నెమలి తదితర జంతువులు, పక్షుల కళాఖండాలు తయారు చేయడం నేర్చుకున్నాడు. వీటిని స్థానికంగా తయారుచేసి హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో విక్రయిస్తూ ఉపాధి పొందుతూ మరో 10మందికి ఉపాధి కల్పిస్తున్నాడు.



రాజాపేటలో అమ్మకాలకు సిద్ధంగా వినాయక విగ్రహాలు

గంగానది మట్టితో...



పోచంపల్లిలో విగ్రహాల తయారీ

ప్రస్తుతం గణేష్ మట్టి విగ్రహాల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెరగడంతో డిమాండ్ కూడా ఉండటంతో విగ్రహాల తయారీ మొదలు పెట్టాడు. మట్టి విగ్రహాల తయారీకి గంగానది మట్టిని వినియోగిస్తున్నాడు. ఈ మట్టి చాలా మెత్తగా, జిగటగా ఉండి విగ్రహాల తయారీకి అనువుగా ఉంటుందని గోవర్ధన్ చెబుతున్నాడు. అంతేగాక ప్రకృతి సిద్ధమైన వాటర్ కలర్స్‌ను మాత్రమే వినియోగిస్తున్నట్లు చెప్పాడు.

సమాజ సేవలో..

పర్యావరణాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో గోవర్ధన్ ఎనిమిదేళ్ల క్రితమే 'ఆర్ట్ ఆఫ్ ఇండియన్ పోటరీ' అనే సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ ద్వారా పాఠశాల విద్యార్థులకు పర్యావరణం, పచ్చదనంపై అవగాహన కల్పిస్తున్నాడు. ఈనెల 15న స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి విగ్రహాల తయారీపై శిక్షణ నిచ్చారు.

ఆసక్తితో కళను నేర్చుకున్నా...



వృత్తి చేనేత అయినప్పటికీ సవృత్తిగా వినాయక విగ్రహ తయారీ నేర్చుకున్నాను. సహజ సిద్ధమైన రంగులతో తయారు చేస్తున్నాను. బ్యాంకులు రుణాలు అందిస్తే మరిన్ని విగ్రహాలు తయారు చేస్తూ.. మరికొంత మందికి ఉపాధి కల్పిస్తాను.

- కాజీపేట శ్రీను, రఘునాథపూర్

పర్యావరణాన్ని రక్షించుకుందాం



పర్యావరణ పరిరక్షణకోసం మట్టి విగ్రహాలను పూజించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. అంతేగాక కనుమరుగవుతున్న శాలివాహన (కుమ్మరి) వృత్తిని పరిరక్షించాలంటే మట్టితోనే వినూత్నమైన కళాకృతుల్ని తయారు చేయాలని సంకల్పించి 'ఆర్ట్ ఆఫ్ ఇండియన్ పోటరీ' సంస్థను స్థాపించాను. ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీ వద్ద విక్రయశాలను ఏర్పాటు చేశాను.

- గుండాల గోవర్ధన్, భూదాన్‌పోచంపల్లి

తగ్గుతున్న విక్రయాలు

పెరుగుతున్న ధరలతో విగ్రహాల తయారీ లాభదాయకంగా లేదు, ధరలు పెంచి విక్రయించాలంటే భక్తులు అసంతృప్తికి లోనవుతుతారు.

- తారారామ్, తయారీ దారుడు, మిర్యాలగూడ

వాహ్.. కొండ చెలిమ

కాలం మారింది..
వర్షాభావ పరిస్థితులతో కృష్ణా జలాలు కలుషితంగా వస్తుండటంతో పట్టణ ప్రజలు తప్పని పరిస్థితుల్లో ప్యూరిఫైడ్ నీటిని కొనుగోలు చేసి దాహం తీర్చుకుంటున్నారు. నల్లగొండ జిల్లాకేంద్రంలోని కొండచెలిమ బావి నీరు కొబ్బరినీటిలా ఉండటంతో ఈ నీటినే తాగుతున్నారు. ఫలితంగా ఆరోగ్యంగా ఉండటంతోపాటు మున్ముందు కూడా ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉంది. ఈ బావి నీటి రుచి పట్టణం మొత్తం తెలియడంతో నిత్యం బావి వద్ద బారులు తీరుతున్నారు.

(రామగిరి)

నల్లగొండ జిల్లా కేంద్రంలోని పాతబస్తీలోని బ్రహ్మంగారి గుట్టకు అత్యంత సమీపంలో ఈ బావి ఉంది. కొండల మధ్య ఉన్నందున కొండ చెలిమబావిగా పిలుస్తారు. ఈ బావి రాళ్లగుట్టకు సమీపంలో ఉండటం.. గుట్ట పైభాగం నుంచి సొరంగం ద్వారా ఈ బావిలోకి నీరు ఊటగా వస్తాయని స్థానికులు చెబుతున్నారు. రాళ్ల మధ్య ఊరుతున్న నీరు స్వచ్ఛంగా ఉంటాయని, వాటిని తాగిన వారికి ఎలాంటి రోగాలు దరిచేరవని చెబుతున్నారు.

బావికి సమీపంలో బ్రహ్మంగారి గుట్ట ఉందని, ఆ గుట్టపై అత్యంత పవిత్రమైన కోనేరు పక్కనే ఓ బావి ఉందని, ఆ కోనేరు నీరే ఈ కొండ చెలిమ బావిలోకి వస్తాయని చెబుతున్నారు. ఈ కొండ చెలిమ బావికి 200 ఏళ్ల చరిత్ర ఉంటుందని చెబుతున్నారు.

బావి నీటికి పెరుగుతున్న ఆదరణ

ప్యూరిఫైడ్ వాటర్‌ను తలదన్నేలా కొండచెలిమ ఈ బావి నీరు ఉండడంతో మహిళలు, పురుషులు పెద్దసంఖ్యలో బిందెలు బొక్కెన తీసుకుని నీటిని తోడుకెళ్తున్నారు. వేసవి కాలంలో వందల ఫీట్ల లోతులో ఉంటున్న బావులు సైతం ఎండిపోతున్న తరుణంలో ఈ కొండ చెలిమ బావి ఎండిపోయిన సందర్భాలు లేకపోవడం గమనార్హం.

ఈ నీటిని తాగితే కిడ్నీల్లో రాళ్లు మాయం

పాతబస్తీ వాసులతోపాటు పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన వారు కూడా ఈ నీటిని తాగుతారు. గుట్టల మధ్య ఉన్న ఈ బావిలో నీరు కొబ్బరినీటిలా రుచిగా ఉంటాయని పలువురు పేర్కొంటున్నారు. ఎలాంటి కెమికల్‌తో తయారు కాకుండా ప్రకృతి సిద్ధంగా లభించే ఈ నీటిని తాగితే కిడ్నీలోని రాళ్లు సైతం కరిగిపోతాయని స్థానికులు చెబుతున్నారు. అలవాటు లేకుండా మొదటగా సేవించిన వారికి వరుసగా మూడు రోజులు జలుబు చేసినప్పటికీ నాలుగో రోజు నుంచి దానంతట అదే అలవాటవుతుందని చెబుతున్నారు. బీపీ, షుగర్, కీళ్లనొప్పులు వంటి వాటి నుంచి ఉపశమనం లభిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

- **ఆ చెలిమ బావి నీరు.. ఆరోగ్యానికి భలే మేలు**
- **కొబ్బరి నీటిని తలపించేలా బావి నీరు**
- **ఈ నీళ్లను తాగితే కిడ్నీల్లో రాళ్లు సైతం మాయం**
- **బావి నీటితో ఉపాధి పొందుతున్న యువత**
- **దూర ప్రాంతాలకు సైతం తీసుకెళ్తున్న నీళ్లు**
- **శిథిలావస్థకు చేరుతున్న పురాతన బావి**
- **బావిని పునర్నిర్మించాలంటూ స్థానికుల వేడుకోలు**

శిథిలావస్థకు చేరిన బావి

పట్టణ ప్రజలకు అన్ని సీజన్లలో మంచి నీరు అందించే ఈ బావి ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. బావి చుట్టూ వేసిన గచ్చు పగిలింది. బావి చుట్టు కంప చెట్లు ఏపుగా పెరిగడంతో కొంత అసౌకర్యంగా నెలకొంది. అంతేగాకుండా ఈ బావికి వచ్చేందుకు సరైన దారి లేకపోవడం కొంత ఇబ్బందిగా మారింది.

పలువురికి ఉపాధి

ఇదిలా ఉండగా కొంతమంది ఈ బావినీటిని విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. యువకులు వేకువజామునే సైకిళ్లపై వచ్చి బావి నీటిని క్యాన్ల ద్వారా పట్టణంలోని వీటీకాలనీ, రాఘవేంద్ర కాలనీ, శ్రీనగర్‌కాలనీ, అలివేలు మంగాపురం, డీవీకే రోడ్డు కాలనీల్లో తిరుగుతూ క్యాన్‌కు రూ.10నుంచి రూ.15 వరకు విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు.







బావి నీటిని తోడుకెళ్తున్న స్థానికులు

పండుగల భాద్రపదం

- ***ఈ మాసంలో దానధర్మాలు చేస్తే ఎంతో పుణ్యం***
- ***నేటి నుంచి భాద్రపద మాసం ప్రారంభం***
- ***నియమ నిష్ఠలతో పూజిస్తే సకల సంతోషాలు***

చంద్రమానం రీత్యా చంద్రుడు పౌర్ణమినాడు పూర్వాభాద్ర లేదా ఉత్తరబాద్ర నక్షత్రం ఉండడం వల్ల ఈ మాసాన్ని భాద్రపద మాసం అంటారు. ఈ మాసంలో ఎన్నో పండుగలు కూడా వస్తాయి. అందుకే దీనిని పండుగల మాసంగా పిలుస్తారు. ఈ మాసంలో ఒంటి పూట భోజనం చేస్తే ధన సంవృద్ధి ఆరోగ్యం ప్రాప్తిస్తాయని నమ్మకం. ఉప్పు, బెల్లం దానాలు చేయడం వల్ల కూడా ఈ మాసంలో విశేష ఫలితానిస్తాయి. కొన్ని ప్రాంతాల్లో స్త్రీలు భాద్రపద శుక్ల తదియ నాడు హరితాళిక వ్రతం చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల కష్టాలు తొలిగి అష్టైశ్వర్యాలు కలుగుతాయని పురోహితులు చెబుతున్నారు. ఈ మాసంలో వచ్చే పండుగలు తెలుసుకుందాం..

● నాగార్జునసాగర్

వినాయక చవితి



భాద్రపద శుద్ధచవితి రోజున ఆది దేవుడైన వినాయకుడి ఆవిర్భావం జరిగింది. ఈ రోజున గణపతి పూజ చేసి ఉపవాసం ఉంటే విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ఈ పండుగ ఆదివారం లేదా మంగళవారం వస్తే మరితం విశేషాన్ని సంతరించుకుంటుంది.

ఋషి పంచమి


భాద్రపద శుద్ధ పంచమి నాడు ఋషి పంచమి పండుగను జరుపుకుంటారు. ఇది కేవలం ఆడ వారు మాత్రమే చేస్తారని ప్రాయోశ్చితాత్మకమైన ఈ వ్రతం చేయడం వల్ల స్త్రీలు ఋతుస్రావ సమయంలో చేసిన పాపాలు తొలగి పుణ్యఫలితం లభిస్తుందని భవిష్య పురాణం చెబుతుంది. ఈ వ్రతంలో ముఖ్యంగా ఆచారించాల్సింది బ్రాహ్మణుడికి అరటి పండ్లు, నెయ్యి పంచదార దక్షిణగా ఇవ్వాలి. ఒంటిపూట భోజనం చేయాలి. అంతేకాకుండా ఆ భోజనం ధాన్యం, పాలు, పెరుగు, ఉప్పు, పంచదారతో చేసినవి కాకుండా ఉండాలి.

బౌద్ధ జయంతి

బౌద్ధ జయంతిని కూడా భాద్రపద మాసంలో పంచమి రోజునే జరుపుకుంటారు. బుద్ధుడి బోధనలు మానవుడి ధర్మ బద్ధమైన పవిత్రమైన జీవనానికి వెలుగుబాట వేశాయి. ప్రపంచంలోని ధర్మ మత స్థాపనకు బుద్ధుడు అత్యున్నత స్థానం వహించాడన్న విషయంలో ఏ మాత్రం బేధాభిప్రాయాలు లేవు.



సూర్యషష్టి



భాద్రపద శుద్ధ షష్టి-సూర్య షష్టిసప్తమి కలిసిన షష్టి సూర్యుడికి అత్యంత ప్రీతి కరం. ఈ రోజు సూర్యుడ్ని ఆవుపాలు, పెరుగు, నెయ్యి, గోమయం, గోమూత్రంతో ప్రసనం చేస్తే అశ్వమేధ యాగం చేసిన ఫలం కంటే ఎక్కువ ఫలితం కలుగుతుందని శాస్త్రం చెబుతుంది.

కేదారి వ్రతం

కేదారి వ్రతాన్నే దశావాతార వ్రతం, పరివర్తన ఏకాదశి అని కూడా పిలుస్తారు. భాద్రపద శుద్ధ అష్టమి నాడు కేధారి వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని సాంప్రదాయబద్ధంగా ఆచరిస్తారు. భాద్రపద శుద్ధ దశమి నాడు ఈ వ్రతాన్ని ఆచరించడం, దేవ, రుషి ఇతరులకు తర్పణం చేయబడిన ముఖ్యమైన విధులు. భాద్రపద శుద్ధ ఏకాదశినే పద్మ పరివర్తన ఏకాదశి అని అంటారు. తొలి ఏకాదశి రోజున పాల సముద్రంలో శేషతల్పంపై శయనించిన మహావిష్ణువు ఈ ఏకాదశి రోజున పక్కకు పొర్లి పరివర్తనం చెందుతాడు. అందుకు దీనిని పరివతర్తన ఏకాదశి అంటారు. ఈ వ్రతాన్ని ఆచరిస్తే కరువు, కాటాకాలు తొలగిపోతాయి. సంధ్య సమయంలో పూజిస్తే మంచి ఫలితాలు వస్తాయి.

వామన జయంతి

